


# ఆయిల్‌ఫామ్ సాగుపై ప్రభుత్వ ప్రోత్సాహం


9వ పేజీలో...

- తక్కువ పెట్టుబడి.. అధిక లాభం..
- భారీ రాయితీతో డ్రిప్‌పరికాల అందచేత - సబ్సిడీపై మొక్కలుపంపిణీ - అంతరపంట సాగుకు రాయితీ
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 16, జూన్ 2025 16 పేజీలు

## ప్లాస్టిక్ అమ్మకాల్లో అధికారుల వాటా ఎంత..?

మానుకోటలో మితిమీరిన ప్లాస్టిక్ అమ్మకాలు.. విరివిగా ప్లాస్టిక్ దుకాణాలు 16లో
































# ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని ఈనెల 17న ఇందిరాపార్క్ లో మహాధర్నా

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ



**నల్గొండ టౌన్ జూన్ 15, ప్రభాత వార్త:** ఆపరేషన్ కగార్ పేరుతో మోడీ ప్రభుత్వం గత 17 నెలల కాలం నుండి అత్యంత దుర్మార్గంగా మావోయిస్టుల, ఆదివాసీలపై యుద్ధం చేస్తూ 541 మంది పైగా హత్య గావించిందని తక్షణమే శాంతి చర్చలు జరపాలని, యుద్ధ ప్రక్రియను నిలిపివేయాలని ప్రజాసంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 17న హైదరా బాదులో శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నా పోస్టర్ ను నల్గొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని చట్టాలకు తిలోదకాలిస్తూ ఆదివాసిలు మావోయిస్టులపై హత్యా కాండ కొనసాగిస్తూ నరమేధాన్ని సృష్టిస్తుందని అన్నారు. విదేశీ బహుళజాతి కార్పోరేట్ సంస్థలకు అటవీ సంపదను అప్పచెప్పుటకు కుట్ర పన్నుతూ ఆదివాసీలపై మావోయిస్టులపై హింసకు పాల్పడుతుందని అన్నారు. మావోయిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి నంబాల కేశవరావును చంపిన మరుసటి రోజున రెండున్నర వేల ఎకరాల భూములను, చెట్లను ఆదానికి అప్పజెప్పడంలోనే ఈ దేశ ప్రజలకు అర్థమైందని అన్నారు. ఆదివాసీలకు గిరిజనులకు ఉన్నటు వంటి చట్టబద్ధ హక్కులైన 1 /70 పిసా చట్టం, అటవి సంరక్షణ చట్టాలు కాలరాస్తూ మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని, ఈ దేశ ప్రజలను చంపుకు తింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే యుద్ధాన్ని నిలిపివేసి ఆదివాసీలు, మావో యిస్టులతో శాంతి చర్చలు జరపాలని రాజ్యాంగ బద్ధమైన చట్టబద్ధమైన నిబంధనలు మోడీ ప్రభుత్వం అనుసరించేటట్లుగా ఒత్తిడి తీసుకు రావడానికి మావోయిస్టులతో శాంతి చర్చలకు కేంద్ర ప్రభుత్వం దిగిరావాలని ఈనెల 17న హైదరాబాద్ లో జరిగే మహా ధర్నాకు పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రజాస్వామిక వాదులు విద్యా వంతులు మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, విద్యావంతులు వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు గౌడ్, బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే పర్వతాలు, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి, ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ సిహెచ్ సుధాకర్ రెడ్డి, ఎరుకల హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు మానిపాటి బిక్షం, రైతాంగ ప్రతిఘటన వేదిక కన్వీనర్ గూడూరు జానకిరామ్ రెడ్డి, టీజేఏసీ కన్వీనర్ తోట నరసింహా చారి, ఐఎఫ్టియు జిల్లా నాయకులు బొంగురాల నరసింహ, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బివి చారి, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జనార్దన్ గౌడ్, మానవ హక్కుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి అద్దంకి దశరథ, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు కర్నాటి యాదగిరి, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కల్లూరు అయోధ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై డబ్ల్యూజేఐ పోరాటం

*నల్గొండ టౌన్ జూన్ 15, ప్రభాతవార్త:*



పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు సిద్ధిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అనిల్ దేశాయ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగిన యూనియన్ సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏడాది కాలంగా పెండింగ్లో ఉన్న అక్రిడేషన్ లను వెంటనే ఇచ్చే విధివిధానాలను ప్రకటించి అర్హులైన వారందరికీ ఇవ్వాలన్నారు. జర్నలిస్టులు సంక్షేమంలో భాగంగా అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు, ఆసుపత్రిలో ఉచిత చికిత్స తదితర అంశాలతో పాటు పాత్రికేయుల సమస్యలపై త్వరలో ముఖ్యమంత్రి కలిసి వినతి పత్రం ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రైలు, విమానాల టికెట్లలో జర్నలిస్టులకు రాయితీ ఇవ్వాలని టోల్ చార్జీలు మినహాయింపు ఇవ్వాలని తాము పోరాడుతున్నట్లు తెలిపారు. తమ వృత్తిలో భాగంగా జర్నలిస్టులు నిష్పక్షపాతంగా ఉంటే సమాజంలో వారి పట్ల గౌరవం పెరుగుతుందని దేశ హితం కోసం పనిచేయాలని సూచించారు. వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా దేశంలోని 16 రాష్ట్రాల్లో పాత్రికేయుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని దేశంలో అన్ని రాష్ట్రాల్లో తమ సభ్యులు ఉన్నారని వారన్నారు. అనంతరం డబ్ల్యూజేఐ నల్గొండ జిల్లా అడ్ హాక్ కమిటీని రాష్ట్ర ఉపాధ్యక్షులు సిద్ధిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అనిల్ దేశాయ్ లు ప్రకటించారు. కన్వీనర్ గా గుంటి రామకృష్ణ, కో కన్వీనర్లుగా పాశం అశోక్ రెడ్డి, కట్ట రాంబాబు, భూపతి రాజు, ముచ్చర్ల విజయ్ లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జనగాం సురేష్, అల్లి మల్లికార్జున్, ముచ్చర్ల శ్రీనివాస్, రవీందర్, అంబటి తిరుమలేష్, తోగోటి రమేష్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, కత్తుల యాదగిరి, టి. యాదయ్య, కత్తుల హరి తదితరులు పాల్గొన్నారు.

# లక్షలు వెచ్చించారు... లక్షణంగా మారిచారు..



దుర్గంధం వెదజల్లుతున్న డంపింగ్ యార్డ్... మత్స్యకారుల అవస్థలు...

**డిండి, జూన్ 15, ప్రభాతవార్త** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాములో లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన డంపింగ్ యార్డ్ లు నేడు ఆలనా పాలనా లేక ప్రజల అవస్థలు పడుతున్నారు. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళితే డిండి మండల కేంద్రంలోని స్మశాన వాటికకు వెళ్లేదారిలో డిండి ప్రాజెక్టు పక్కనేవున్న డంపింగ్ యార్డ్ దుర్గంధం వెదజల్లుతోంది. వాస్తవానికి గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ నిర్మించి తడి పొడి చెత్తను వేరు చేయడమే లక్ష్యంగా ఈ డంపింగ్ యార్డ్ నిర్మించారు. అనంతరం బిఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఓడిపోవడంతో నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ లను పట్టించుకోవడం లేదు. దీంతో అక్కడ గ్రామంలోని చెత్తనంతా పడవేయడంతో పందుల స్వైరవిహారంతో దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో చేపలు పట్టేందుకు వెళ్లే మత్స్య కారులు, అక్కడి రైతులు ఈ వాసనను భరించలేక పోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్ ను అక్కడి నుంచి మార్చి మత్స్యకారులకు ఇబ్బంది లేకుండా చూడాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

**పంచాయితీ కార్యదర్శి వివరణ..**

గతంలో స్థల కేటాయింపు చేసి డంపింగ్ యార్డ్ నిర్మించి చెత్త సేకరణ డంపు చేస్తున్నామని, అది అప్పటినుంచి ఇప్పటివరకు అలాగే కొనసాగుతుందన్నారు. ఎక్కడికైనా మార్చాలన్న స్థలం లేనందువల్ల అక్కడే కొనసాగుతోందని పంచాయతీ కార్యదర్శి వివరించారు.

### తక్షణమే మార్చాలి

**ఎదురు కృష్ణయ్య, డిండి గ్రామస్తుడు**



డంపింగ్ యార్డ్ పక్కనే పందుల దొడ్డి ఉన్నదని, అక్కడి దుర్వాసన తట్టుకోలేక పోతున్నామని తక్షణమే అధికారులు పట్టించుకుని డంపింగ్ యార్డ్ ను అక్కడి నుంచి మార్చాలని గ్రామానికి చెందిన ఎదురు కృష్ణయ్య అధికారులకు విజ్ఞప్తి చేశారు.

### మత్స్యకారుల అవస్థలు వర్ణనాతీతం...

**కామాటి సత్యం, మత్స్యకారుడు**



ప్రాజెక్టులో కి వెళ్లేందు కు మత్స్య కారులు డంపింగ్ యార్డ్ నుంచి వెళ్లాల్సిందేనని, కానీ అక్కడ వెదజల్లుతున్న దుర్గంధం, పందుల స్వైరవిహారంతో మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డిండి పట్టణానికి చెందిన కామాటి సత్యం అనే మత్స్యకారుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. అక్కడ పేరుకే డంపింగ్ యార్డ్ అన్నట్టుగా మారిపోయిందని, గ్రామ పంచాయతీ నుంచి గ్రామంలో సేకరించినటువంటి చెత్తను పక్కనే గుంతలో పడవేయడంతో పక్కనే ఉన్న పందుల దొడ్డి నుంచి పందులు స్వైర విహారం చేస్తున్నాయని, స్మశాన వాటికకు వెళ్లే ప్రజలు మత్స్యకారులు వాసన తట్టుకోలేనంతగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు జోక్యం చేసుకొని చెత్త డంపింగ్ను అక్కడి నుంచి తొలగిస్తే బాగుంటుందన్నారు.

# నేడు వీడియో కాన్ఫరెన్స్

*కట్టంగూర్, జూన్ 15, ప్రభాతవార్త*

మండలంలోని కట్టంగూర్, ఐటి పాముల, పామన్ గుండ్ల గ్రామాలలోని రైతు వేదికలలో నేడు జరిగే వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో మాట్లాడుతారని మండల వ్యవసాయ అధికారి వై.గిరి ప్రసాద్ తెలిపారు. ఈమేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా 1031 రైతు వేదికల లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు అందులో మండలంలో మూడు రైతు వేదికల వద్ద వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ఉన్నదని, ఈ కార్యక్రమంలో మండల రైతులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఆయన సూచించారు.

# నేడు డిండిలో వీడియో కాన్ఫరెన్స్

*డిండి, జూన్ 15, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన డిండిలోని రైతు వేదికలలో నేడు జరిగే వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో మాట్లాడుతారని మండల వ్యవసాయ అధికారిణి రెహనా, ఏఈవోలు పరమేశ్వరి, విజయ తెలిపారు. ఈమేరకు ఆదివారం వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 1031 రైతు వేదికల లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు అందులో మండలంలో మూడు రైతు వేదికల వద్ద వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ఉన్నదని, ఈ కార్యక్రమంలో మండల రైతులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని వారు సూచించారు.

# డంపింగ్ యార్డ్ లో ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న మంటలు

సమీప గ్రామాల్లో దట్టంగా కమ్ముకున్న పొగ

**నల్గొండ రూరల్ మండలం జూన్ 15, ప్రభాతవార్త:** నల్గొండ మండలం చందనపల్లి గ్రామ సమీపంలోని డంపింగ్ యార్డ్ లో ఆదివారం సాయంత్రం భారీగా మంటలు చెలరేగడంతో సమీప గ్రామాల్లో దట్టంగా పొగ కమ్ముకొని స్థానిక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డంపింగ్ యార్డ్ లో సాయంత్రం, రాత్రి వేళల్లో మంటలు పెట్టడంతో సమీప గ్రామాలైన చందనపల్లి, ఖాజీ రామారం, శేషమ్మ గూడెం, తానేదారుపల్లి గ్రామ పంచాయతీ లో శ్వాసకోశ, వాంతులు, జ్వరం తల తిరుగుడు రోగాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదేవిధంగా డంపింగ్ యార్డ్ నుండి వచ్చే పొగ, బూడిద వలన నీరు, గాలి కలుషితమవుతుందని, పంటలపై ప్రభావం చూపి దిగుబడి తగ్గుతుందని, పక్కన మంచినీటి రిజర్వాయర్ ఉదయ సముద్రం నీరు బూడిదతో కలుషితమవుతుందని స్థానికులు తెలిపారు. సంబంధిత మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు డంపింగ్ యార్డ్ నుండి పొగరాకుండా నివారించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని అవసరమైతే మంచినీటి రిజర్వాయర్ పక్కనున్న డంపింగ్ యార్డ్ ను తొలగించాలని వేడుకుంటున్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో అవగాహన కార్యక్రమం

**తిప్పర్తి జూన్ 15 ప్రభాత వార్త** తిప్పర్తి మండల కేంద్రంలోనీ వివిధ కాలనీలో ఎస్సీ కాలనీ, తిప్పలమ్మ గూడెం, సైదిబవిగూడెం, చిన్నాయిగూడెం, నూకలవారి గూడెం, మాజిద్ బజార్, రామా లయం విధి కాలనీ లలో యువజన కాంగ్రెస్ తిప్పర్తి మండల అధ్యక్షులు బద్దం సుధీర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో హౌసింగ్ తిని జ్యోతి రెడ్డి , గ్రామపంచాయితీ సెక్రటరీ నరసింహ స్వామి గార్లతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది

# విజృంభిస్తున్న విష జ్వరాలు

**- భయపెడుతున్న మలేరియా, డెంగ్యూ, వైరల్ ఫీవర్‌లు**

**-చిన్న పిల్లల నుంచి పెద్దవారి వరకు మంచాన పడుతున్న వైనం**

**- రోజురోజుకూ పెరుగుతున్న వైరల్ ఫీవర్, దోమకాటు బాధితులు**

**- ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు పరుగులు పెడుతున్న జనం**

**- దోమలనివారణకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ చేపట్టేనా..?**



*బచ్చన్నపేట, జూన్ 15 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలంలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి... మలేరియా, డెంగ్యూ, వైరల్ జ్వరాలతో రోజురోజుకూ ప్రజలు హడలెత్తిపోతున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని చెబుతున్నప్పటికీ ప్రజలు శ్రద్ధ చూపకపోవడం వల్లనో లేదా క్షేత్రస్థాయి అధికారుల అలసత్వం వల్లనో దోమకాటు, వైరల్ ఫీవర్, విష జ్వరాలతో జిల్లా ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వర్షాలు పడుతున్నాయన్న సంబరం కంటే జ్వరాలు సోకుతున్నాయనే ఆందోళనే ప్రజల్లో ఎక్కువగా కనబడుతోంది. జలుబు, దగ్గు, తీవ్ర జ్వరాలతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల వద్ద జనం క్యూకడుతున్నారు. ప్రగతి కార్యక్రమాలు చేపట్టి చాలా చోట్ల నీటి నిల్వలు, దోమల ఆవాస కేంద్రాలు లేకుండా చేస్తున్నామని అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం కనపడడం లేదని ప్రజలు పెదవి విరుస్తున్నారు. పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో పెద్దమొత్తంలో మలేరియా, డెంగ్యూ, వైరల్ ఫీవర్ భారిన పడి చికిత్స పొందుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు తీవ్ర జ్వరం, దగ్గు, జలుబు, తలనొప్పితో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. మరికొందరు తీవ్ర జ్వరం, కప్పంతో ఊపిరి తీసుకోవడానికి ఇబ్బందులు పడడంతో ఆయా ఆసుపత్రులలో ఇన్‌పేషంట్‌లుగా చేరి రోజుల తరబడి చికిత్సలు పొందుతున్నారు.

**- విజృంభిస్తున్న వైరల్, దోమకాటు వ్యాధులు..:**ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం, ఖాళీ స్థలాల యజమానులు తమ స్థలాల్లో పేరుకపోయిన చెత్తను, పిచ్చిమొక్కలు, నీటి నిల్వలపై దృష్టి సారించకపోవడంతో జిల్లాలో దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. వర్షాలకు పలు చోట్ల రహదారులు కోతకు గుర్రై గుంతలు ఏర్పడి నీరు నిల్వడంతో దోమలు వృద్ధి చెంది పగలు రాత్రి అనే తేడా లేకుండా కుడుతూ కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఈ జ్వరాలన్నింటిలోనూ ఎక్కువగా మలేరియా, డెంగ్యూ కేసులు ఉండడం అందులోనూ చిన్నారులే ఎక్కువగా ఈ వ్యాధి భారిన పడడంతో తల్లిదండ్రుల్లో భయానక పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇక వైరల్ జ్వరాలు సైతం చిన్న, పెద్ద అని తేడా లేకుండా సోకుతుండడంతో ఇంట్లో ఉన్న నలుగురైదుగురు మంచాన పడి ఆసుపత్రులలో చేరి చికిత్సలు తీసుకొంటున్నారు.

**- రోగులతో ఆస్పత్రులు కిటకిట..:**
మండలంలో విష జ్వరాలతో బాధపడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు ప్రజలు పరుగులు పెడుతుండడంతో ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. ఈ విషజ్వరాలు అత్యధికంగా వెనుకబడిన ప్రాంతాలు, మారుమూల గ్రామాలు, తండాలు, మురికి వాడల్లో సోకుతున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతాల్లో ఎక్కువగా పేద మధ్య తరగతి ప్రజలే ఉండడంతో ఆర్థిక స్థోమత లేక వైద్యం కోసం స్థానికంగా ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు జిల్లా కేంద్ర ఆసుపత్రులకు తరలుతున్నారు. ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇన్ పేషెంట్ల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. మండలకేంద్రంలో ఆసుపత్రిలో రోగుల తాకిడి పెరిగిపోతుండడంతో బెడ్లను సర్దుబాటు చేయలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వైద్య సిబ్బంది పేర్కొనడం గమనార్హం. ప్రైవేట్ ఆసుపత్రులలోసైతం రోగులసంఖ్య భారీగా పెరుగుతుందని ఆయా ఆసుపత్రుల వైద్యులు పేర్కొంటున్నారు.

**- దోమల నివారణపై కార్యాచరణ ప్రకటించేనా..?**

ప్రస్తుతం జిల్లాలో మలేరియా, డెంగ్యూ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం పదిలోపే కేసులు నమోదవుతున్నాయని చెబుతున్నప్పటికీ అనధికారికంగా అనేక ఆసుపత్రులలో 50కిపైగానే దోమకాటు బాధితులు చికిత్సలు పొందుతున్నారు. మండలంలో 26 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటిలో దోమల నివారణకు అంతంత మాత్రంగానే చర్యలు తీసుకుంటుండడంతో దోమల సంతతి పెరిగిపోయి దోమకాటు బాధితులు ఎక్కువవుతున్నారు. మేజర్ గ్రామపంచాయతిలలో కేవలం ఒకరిద్దరిని మాత్రమే దోమల నివారణ మందులు కొట్టేందుకు ఉపయోగిస్తుండడం, ఇక గ్రామాల్లో నైతే వారానికి ఒక్కసారి మాత్రమే మందుల పిచికారీ చేపడుతున్నారని దోమల నివారణకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ ప్రకటించాలని అప్పుడే దోమకాటు బాధితుల సంఖ్య తగ్గుముఖం పట్టే అవకాశం ఉందనే వాదనలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.

# రాష్ట్ర స్థాయి బ్యాట్మెంటన్ పోటీలకు

## మండల వాసి ఎంపిక

*ఇనుగుర్తి ప్రభాతవార్త జూన్ 15*

మహబూబాబాద్ జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూన్ 14, 15 తేదీల్లో నిర్వహించిన జిల్లా స్థాయి బాడ్మింటన్ మెన్ సింగిల్స్ క్రీడల్లో మండల కేంద్రానికి చెందిన రవివర్మ ప్రథమ స్థానం సాధించారు ఆదివారం జరిగిన జిల్లా బాడ్మింటన్ పోటీల్లో మొత్తం స్థాయిలో 75 జట్లు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ నెల 24, 25 తేదీల్లో ఆర్ ఆర్ సి హైదరాబాద్ రైల్వేస్ క్లబ్ లో నిర్వహించేటువంటి రాష్ట్ర స్థాయి క్రీడల్లో రవివర్మ పాల్గొననున్నట్లు జిల్లా అసోసియేషన్ వారు తెలిపారు ఇప్పటికీ సౌత్ జోన్ జాతీయ స్థాయిలో రెండు సార్లు, కాకతీయ యూనివర్సిటీ నుండి ప్రతిభ కనపరిచినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎం జితేందర్ రెడ్డి,రాష్ట్ర బాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పింగళి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కార్యదర్శి కొమ్ము రాజేందర్,ఉమ్మడి జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, కోశాధికారి నాగ కిషన్, ఉపాధ్యక్షులు వద్దిరాజు వెంకటేశ్వ రుల్లు, జిల్లా సర్కిల్ ఇన్స్పెక్టర్ నర్సయ్య, జాయింట్ సెక్రటరీ సాంబమూర్తి,కొప్పుల శంకర్,కిశోర్,శ్యామ్,శ్యామ్ ప్రసాద్‌తదితరులు పాల్గొన్నారు.



# మాటతప్పని మడుమ తప్పిని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

*నల్లబెల్లి, జూన్ 15, ప్రభాతవార్త*



ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిలను ఒక్కటొక్కటిగా నెరవేరుస్తూ మాట తప్పని మడుమ తిప్పని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండు కూడలిలో అర్హత గల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి కార్యక్రమాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు. అనంతరం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గత పాలకులు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని అర్హులైన నిరుపేదలను మభ్యపెట్టి రెండు దఫాలుగా అధికారంలోకి వచ్చి ఇండ్ల నిర్మాణ కళను నెరవేర్చక పోవడం బాదాకరమని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిలను ఒక్కటొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ప్రభుత్వం కొనసాగుతుందని ఆయన గుర్తు చేశారు. రాభోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి ప్రభుత్వం పక్షం ప్రతిపక్షంగా కేవలం కాంగ్రెస్ మాత్రమే ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకావద్దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్, ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## రాంరెడ్డి జన్మదిన వేడుకల్లో ప్రభుత్వ విప్

*చిన్నగూడూరు,జూన్15,ప్రభాతవార్త:*



చిన్నగూడూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి 90వ జన్మదిన వేడుకలను ఆదివారం తన నివాసంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిబద్ధత కలిగిన గొప్ప వ్యక్తి రాంరెడ్డి అని ఈ వయసులో కూడా మండల అభివృద్ధి కోసం తన వంతు కృషిచేస్తున్నాడని తెలిపారు. ఈ వేడుకల్లో వరంగల్ మాజీ ఎంపి రామసహాయం సురేందర్‌రెడ్డి, రాంగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కెప్టెన్ లక్ష్మీకాంతరావు, మాజీ ఎమ్మెల్యే సతీష్, డోర్నకల్ బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, సుదగాని నగేష్ లతో పాటు మండలంలోని పలు గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## డిప్యూటి స్పీకర్‌ను సన్మానించిన నాయకులు

*చిన్నగూడూరు,జూన్15,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌ను డిప్యూటి స్పీకర్‌గా ప్రకటించిన నేపథ్యంలో ఆదివారం మండలకేంద్రానికి వచ్చిన రామచంద్రునాయక్ ను కాంగ్రెస్‌పార్టీ నేతలు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు గునిగంటి కమలాకర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుదగాని నగేష్, నాయకులు బిక్కు, బత్తెం రమేష్, జినక శేఖర్, షేక్ జహంగీర్‌పాషా, శ్రీనివాస్, శ్రీను, ఉప్పలయ్య, వెంకన్న, నిరంజన్, ఎల్లయ్య, బషీద్, పులి వెంకన్న, ఫనిందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం అవుదాం

*ఇనుగుర్తి ప్రభాతవార్త జూన్ 15*



మండలంలోని చిన్న ముప్పారం గ్రామంలో నీ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు శ్రీ జంజిరాల నాగరాజు కోవిడ్ పీరియడ్ నుండి విత్తన బంతులను తయారుచేసి ఇనుగుర్తి రిజర్వ్ ఫారెస్ట్ లో వేయడం ఆదివారం వేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడడంలో తన వంతు పాత్రగా ప్రతి సంవత్సరం విత్తనబంతులను తయారుచేసి మండల కేంద్రంలో ని రిజర్వ్ ఫారెస్ట్ లో వేయడం జరిగిందని ఈ సంవత్సరం రావి, మర్రి,వేప, చింత, జామ, వెలగ, సీతాఫలం, ఖర్జూర బాదం, రేగు మొదలగు విత్తన బంతులను సుమారుగా 30 వేల విత్తన బంతులను తయారుచేసి వేయడం జరిగిందని పర్యావరణ పరి రక్షణలో అందరూ కూడా భాగస్వాములు అయి భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో చిన్న ముప్పారం ఉన్నత పాఠశాల విద్యార్థులు బానోతు రాజు,విగ్నేష్, సాయి,మహేష్,సంజయ్, అనిల్,సునీల్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఆదినారాయణ, గ్రామస్తులు కామినేని హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు




## నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

*మహాముత్తారం, జూన్ 15, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో తిప్పనపల్లి శైలజ చక్రపాణి దంపతుల కుమార్తెల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు లక్కిరెడ్డి ప్రసాద్ రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదింపజేశారు. కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు మీర్జా సాలర్ బేగ్, గ్రామ శాఖ అధ్యక్షులు తిప్పనపల్లి సురేందర్, గ్రామ యూత్ అధ్యక్షులు రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పి సూర్యనారాయణని కలిసిన మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య

*కాటారం, జూన్ 15, ప్రభాతవార్త*



ఇటీవలే కాటారం నూతన డీఎస్పీగా పదవి బాధ్యతలు చేపట్టిన సూర్యనారాయణను కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాటారం సబ్ డివిజన్ పరిధిలోని పలు సమస్యలను కాటారం డిఎస్పి సూర్యనారాయణ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు భూపెల్లి రాజు, అఖిలభారత యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం కొమురయ్య యాదవ్, ఆదర్శ నగర్ కాలనీ కన్వీనర్ ఆత్మకూరి కుమార్ యాదవ్, నేతకాని జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి కొండగొర్ల రాంనారాయణ, వాసు పాల్గొన్నారు.

## నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న పుట్ట మధు

*కాటారం, జూన్ 15, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో ఆడెపు లావణ్య దేవేందర్ ల పుత్రికలైన హర్షిత, ప్రణితల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదింపజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, కాటారం మాజీ ఎంపీటీసీ తోట జనార్ధన్, సీనియర్ మహిళా నాయకురాలు శ్రీ లక్ష్మీ ్మ చౌదరి, మండల యూత్ అధ్యక్షులు రామిల్ల కిరణ్, ఊర వెంకటేశ్వరరావు, పాగే సమ్మయ్య, జక్కు శ్రావణ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేటి ర్యాలీని జయప్రదం చేయాలి

**కాంగ్రెస్ పార్టీ కాటారం**

**మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి**

*కాటారం, జూన్ 15, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు మొదటిసారి కాటారం మండలంకు విచ్చేయుచున్న సందర్భంగా గంగారం మూలమలుపు నుండి గారేపల్లి వరకు ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరు ప్రభాకర్ రెడ్డి ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## మహదేవపూర్ లో తేనెటీగల దాడి

*మహదేవపూర్, జూన్ 15, ప్రభాతవార్త*



మహదేవపూర్ మండల కేంద్రంలోని చిలుముల రామచంద్రం అనే రైతు తన కుటుంబ సభ్యులు సుమారు పదిమందితో కలిసి మామిడి తోట వద్ద ఎర్రమ్మ దేవతకు మొక్కు చెల్లించుకొని వంట కార్యక్రమం నిర్వహిస్తున్న క్రమంలో ఒక్కసారిగా తేనెటీగలు దాడి చేశాయి. వెంటనే బంధువులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడ్డ వారిని మహదేవపూర్ సామాజిక ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. ప్రస్తుతానికి అందరి పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు.

## సహాయనిధి పథకం సరళతరం చేయాలి

- **ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి**
- **నిధి మంజూరు పరిమితిని ప్రభుత్వం ఎత్తివేయాలి**
- **కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని**
- **84 మంది లబ్దిదారులకు**

**రూ.32.25 లక్షల చెక్కులు అందజేత**

*కొత్తగూడెం, జూన్ 15 - ప్రభాతవార్త:*

అత్యవసర పరిస్థితిలో సొంత ఖర్చులతో ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న పేద వర్గాలకు ప్రభుత్వం ద్వారా అందించే ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని ప్రతి ఒక్కరు అందుకునేవిధంగా సులభతరం చేయాలని, పథకం అమలులో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి దరఖాస్తు చేసుకున్న 84మంది లబ్దిదారులకు రూ.32.25లక్షల విలువచేసే చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అయన అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ఇప్పటివరకు నియోజకవర్గంలో 1505మందికి రూ.3.16కోట్ల విలువచేసే చెక్కులు అందించామని, 800 మందికి పంపిణి కావాల్సి వుందన్నారు. మరో 310మంది రోగులకు నిమ్స్ ఆస్పత్రి ఎల్వోసీ ద్వారా ముందస్తు వైద్య ఖర్చులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. సిఎంఆర్ఎఫ్ దరఖాస్తుదారులు కొన్ని ఆస్పత్రులు ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, ప్రాధమిక ఆమోదం విషయంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని, కొన్ని ఆస్పత్రుల యాజమాన్యాలకు ఈ పథకంపై ఎలాంటి అవగాహన లేకపోవంతో దరఖాస్తుదారులు నష్టపోవాల్సి వస్తోందని, వీరిపై ప్రభుత్వం చేర్యాలకు సిఫారసు చేయాలని కోరారు. నిధి మంజూరులో ప్రభుత్వం పరిమితి విధించడం సరికాదని తక్షణమే పరిమితి ఎత్తివేసి పూర్తి బిల్లును చెల్లించాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, వి పూర్ణచందర్ రావు, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, నాయకులు యూసుఫ్, ధర్మరాజు, రామారావు, అప్పారావు, కూచిపూడి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు

**- రక్తదానం చేసిన హస్తం నాయకులు**

*కొత్తగూడెం, జూన్ 15 - ప్రభాతవార్త:*




భద్రాద్రి జిల్లాలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన ఘనంగా వేడుకలు జరిగాయి. కేక్ కట్, వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమంతో పాటు రక్తదానంతో సేవా కార్యక్రమాలను కాంగ్రెస్ నాయకులునిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక-ప్రణాళిక మరియు విద్యుత్ శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క గారి జన్మదినాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు బాల శౌరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టిపిసిసి జనరల్ సెక్రెటరీ మోత్కూరి ధర్మారావు మరియు మాజీ కౌన్సిలర్లు రజాక్ మరియు కాసుల వెంకట్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధుల సమక్షంలో జన్మదిన వేడుకలను



ఘనంగా నిర్వహించారు అనంతరం అందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహిం చడం జరిగిందివిళీగే। జిల్లా అధ్యక్షుడు అడ్మినా సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఉర్దూ ఘర్ వద్ద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి, పలువురు పార్టీ కార్యకర్తలు, యువకులు రక్తదానంలో పాల్గొన్నారు. రక్తదాన శిబిరానికి స్థానిక ప్రజలు కూడా విశేషంగా స్పందించారు. ఈ సందర్భంగా బాల శౌరి మాట్లాడుతూ, "ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, సేవా కార్యక్రమాలతో ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించాలన్నదే మా లక్ష్యం" అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువజన విభాగం సభ్యులు, మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు. జన్మదిన వేడుకలు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అందరిలో ప్రశంసను అందుకుంది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గం కన్వీనర్ జేబీ శౌరి, టిపిసిసి జనరల్ సెక్రెటరీ మోత్కూరి ధర్మారావు, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు, టౌన్ కన్వీనర్ మొహ్మద్ గౌస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం రాజశేఖర్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు అల్లాడి నర్సింహారావు, కొత్తగూడెం టౌన్ యూత్ ఉపాధ్యక్షుడు ఎం.డి. ఉస్మాన్, రంజిత్ నాయుడు, షేక్. నాయిమ్, ఎస్ కె. కరీం, కొమురయ్య, దావూద్, మాజీ కౌన్సిలర్లు తంగేళ్ల లక్ష్మణ్, పల్లపు లక్ష్మణ్, ఎండి రజాక్, కాసుల వెంకట్, నిసర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏలూరి రాందాస్, ఆదరి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్క్రూటినైజింగ్ కమిటీ మెంబర్ గా సినియర్ న్యాయవాది యర్రపాటి కృష్ణ నియామకం

*కొత్తగూడెం లీగల్, జూన్ 15 - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ స్క్రూటినైజింగ్ కమిటీ సభ్యుడిగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ సభ్యుడు, సినియర్ న్యాయవాది యర్రపాటి కృష్ణ ను నియమిస్తు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్ జిల్లా జడ్జి వసంత్ పాటిల్ ఉత్తర్వులు జారీ చేశారు. ముగ్గురు సభ్యులు గల ఈ కమిటీలో కృష్ణ తో పాటు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ యం.రాజేందర్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కమిటీ సభ్యులు గా ఉంటారు. నియమాకపు ఉత్తర్వులు అందుకున్న యర్రపాటి కృష్ణ మాట్లాడుతూ ఈ భాద్యతలు ఇచ్చిన జిల్లా జడ్జి వసంత్ పాటిల్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ యం.రాజేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు. యర్రపాటి కృష్ణ నియామకం పట్ల కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు జనపరెడ్డి గోపి కృష్ణ, కోశాధికారి కనకం చిన్ని కృష్ణ, న్యాయవాదులు జీయ ఉల్ హసన్, అంబటి రమేష్, మహమ్మద్ సాదిక్ పాషా, లక్కినేని దుర్గారావు, యెర్ర కామేష్, ఉప్పుశెట్టి సునీల్, దోడ్డ సామంత్, సంకుబాపన అనుదీప్, మారపాక రమేష్, వడ్లకొండ హరి, పగిడిపల్లి శ్రీకాంత్, షేక్ అంకుష్ పాష, ధరావత్ రాధ కృష్ణా, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# డ్రైవర్ సరితకు టీజీఎస్ఆర్టిసి లో శాశ్వత డ్రైవర్గా ఉద్యోగం ఇచ్చి గౌరవించాలి

## ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి

*జూన్ 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

తెలంగాణ లో తొలి మహిళా డ్రైవర్ అయిన సరితకు తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ లోనే పర్మనెంట్ డ్రైవర్ గా ఉద్యోగం కల్పించి ఆమెకు గౌరవం కల్పించేలా చూడాలని రవాణా శాఖా మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ కి టి జి ఎస్ ఆర్ టి సి స్టాఫ్ !! వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది అని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ఎస్ రావు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.డ్రైవర్ సరితను ఆర్టీసీ లో నియమించకుండా ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీ అయిన జె బి ఎం సంస్థ లో, అది కూడా మంత్రి సహకారం తో తాత్కాలిక ఉద్యోగం కల్పించి ఆమెకు సరైన గౌరవం కల్పించక పోవడం, పైగా జేబీఎం సంస్థ లో ఉద్యోగం ఇప్పించడమే గొప్ప పని అన్నట్లు పత్రిక లకు:0 ప్రకటన విడుదల చేయడం అత్యంత బాధాకరమని ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కమిటీ భావిస్తున్నది. ఢిల్లీ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ ( డిటిసి) సంస్థ లో సరిత 10 సంవత్సరాలు డ్రైవర్ గా పని చేసి తన ప్రతిభ, సమర్థతను నిరూపించుకొన్నది. అటువంటి టి జి ఎస్ ఆర్ టి సి లో డ్రైవర్ గా నియమిస్తే " టీ జి ఎస్ ఆర్టీసీ లో తొలి మహిళా డ్రైవర్ " అనవచ్చుని, ఇప్పుడు ప్రైవేట్ విద్యుత్ బస్ సంస్థ అయిన జే బి ఎం లో ఉద్యోగం ఇచ్చినందున ఆ ప్రతిష్ట, పేరు, ప్రచారం అన్ని కూడా జేబీఎం సంస్థ కే చెందుతాయి. ఇది సరైంది కాదని మేము భావిస్తున్నాము అని అన్నారు. వివిధ రంగాలలో ప్రతిభా వంతులైన వారిని, సంస్థ లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎందరినో టి జి ఎస్ ఆర్ టి సి సంస్థ సన్మానించి, వారిని



ప్రోత్సాహిస్తున్నది. అలాగే మన బస్ లో జన్మించిన పిల్లలకు లైఫ్ టైమ్ ఉచిత బస్ పాస్ వంటివి ఇస్తూ వారిని గౌరవిస్తున్నది. అటువంటి ప్రతిష్ట కలిగిన సంస్థ లో సరితకు పర్మనెంట్ డ్రైవర్ గా ఉద్యోగం ఇచ్చినట్లయితే, ఆ గౌరవం సరిత కంటే టి జి ఎస్ ఆర్ టి సి కే ఎక్కువగా దక్కుతుందని ఎస్ డబ్ల్యూ ఎఫ్ భావిస్తున్నది. ఆమెకు ఉద్యోగం ఇవ్వడానికి ఏమైనా ఆటంకాలుంటే వాటిని మార్పు చేసుకోనైనా వెంటనే పర్మనెంట్ డ్రైవర్ గా టి జి ఎస్ ఆర్ టి సి లో నియమించి ఇప్పుడున్న ( మిర్యాలగూడ) డిపో లో నియమించాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కోరుతున్నది అని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, వి ఎస్ రావు లు ఒక ప్రకటనలో తెలియజేశారు.




# వ్యాపారస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చిన హన్మకొండ సిఐ మచ్చ శివకుమార్

*జూన్ 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



ఆదివారం హన్మకొండ బస్ స్టాండ్ దగ్గరలో ఉన్న టీ స్టాల్స్, పాన్ షాప్స్ మరియు లాడ్జ్ ల యజమానులకు మరియు వర్కర్స్ కు హన్మకొండ పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ కౌన్సిలింగ్ ఇచ్చారు. హన్మకొండ బస్ స్టాండ్ పరిధిలో ఉన్న టీ స్టాల్స్, పాన్, బస్ స్టాండ్ పరిధిలో అర్ద రాత్రి వరకు స్టాల్స్ ఓపెన్ చేసి ఉంచారాదని రాత్రి 10.30 తరువాత షాపులు బంద్ చేయాలనీ, అనవసరముగా రాత్రి వేళల్లో రోడ్ల మీద తిరగొద్దని మరియు లాడ్జ్ ల యజమానులు లాడ్జి లో బస చేసే వారి పూర్తి వివరాలు ఫోన్ నెంబర్ ఆధార్ కార్డ్ వివరాలు తీసుకువాలని, అవి లేకుండా రూంలు కిరాయికి ఇవ్వకూడదని మరియు ఆసాంఘిక కార్యకలాపాలు లాడ్జి లలో నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అదేవిదంగా ఎవరైనా వ్యక్తులు గాని వస్తువులు గాని అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీస్ వారికి తెలియజేయాలని అన్నారు.

# టీఎంయూ ముఖ్య కార్యకర్తల సమావేశం విజయవంతం చేయండి

## టీఎంయూ కన్వీనర్, కో కన్వీనర్ సి.హెచ్. జితేందర్ రెడ్డి, సి.హెచ్. కిరణ్

*జూన్ 15, ప్రభాతవార్త. హన్మకొండ టౌన్ :*

17న మధ్యాహ్నం 12.00 గంటలకు హోటల్ అరోమా బాంకెట్ హాల్ నయీమ్ నగర్, హనుమకొండ నందు వరంగల్ రీజియన్ తెలంగాణ మజ్దూర్ యూనియన్ ముఖ్య కార్యకర్తల, జనరల్ బాడీ సమావేశం జరుగుతుందని టీఎంయూ కన్వీనర్ సిహెచ్ జితేందర్ రెడ్డి కో కన్వీనర్ సిహెచ్ కిరణ్ లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆర్టీసీ ప్రియతమ నాయకుడు తెలంగాణ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపకుడు, టి ఎం యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ.అశ్వద్దామ రెడ్డి హాజరవుతున్నారు అని అన్నారు. సమావేశ ముఖ్య ఉద్దేశం ప్రస్తుతం ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, యూనియన్ ఆర్గనైజేషన్, నూతన రీజనల్ కమిటీ ఎన్నిక తదితర సమస్యలపై చర్చ ఉంటుందని అన్నారు కాబట్టి ఈ సమావేశానికి రీజియన్ లోని 9 డిపోలలో ఉన్న రాష్ట్ర కమిటీ సభ్యులు, జోనల్ నాయకులు, రీజియన్ నాయకులు, డిపో అధ్యక్ష కార్యదర్శులు, గ్యారేజ్ సెక్రటరీ లు ట్రెజరర్ లు మరియు ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సమావేశం విజయవంతం చేయాలని సిహెచ్ జితేందర్ రెడ్డి, సిహెచ్ కిరణ్ లు ఒక రక్తంలో తెలియజేశారు.

# హసన్ పర్తి వాకర్స్ ఆధ్వర్యంలో ఫాదర్స్ డే సంబురాలు

*హసన్ పర్తి, జూన్ 15, ప్రభాతవార్త.*



గ్రేటర్ వరంగల్ పరిధిలోని హసన్ పర్తి పెద్ద చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఫాదర్స్ డే సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. డివిజన్ లోని వివిధ కాలనీలకు చెందిన యువకులు పెద్ద ఎత్తున ఆదివారం ఉదయం పెద్ద చెరువు కట్టపై వాకింగ్ అనంతరం ఫాదర్స్ డే ప్రాముఖ్యతను వివరించుటకు సమావేశం నిర్వహించుకున్నారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, కార్యదర్శి అరెల్లి వెంకటస్వామి, గౌరవ అధ్యక్షుడు పాపిశెట్టి వెంకటేశం ల సమక్షంలో పరుష సతీష్ తన తండ్రిగారైన పరుష వెంకటయ్య కు పాద పూజ చేసి తండ్రి ప్రాముఖ్యతను వివరించాడు. ప్రతి వ్యక్తి జీవితానికి కారకుడైన తండ్రిని అన్నివేళలా రక్షి ంచుకోవాలని, పిల్లల ఎదుగుదలకు, జీవిత స్థిరత్వానికి అహర్నిశలు కష్టపడే వ్యక్తి తండ్రి అని పలువురు వక్తలు వివరించారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ సమాజంలో తల్లిదండ్రుల గౌరవం తగ్గిపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఫాదర్స్ డే సందర్భంగా పరోక్ష సతీష్ తన తండ్రి గారిని పాద పూజ చేసి గౌరవించుకోవడం పలువురికి ఆదర్శంగా నిలుస్తుందని వారు గుర్తు చేశారు. వాకర్స్ సభ్యులు కోడెల మురళి, ఎలుక రాజు సదానందం, రామ చంద్రారెడ్డి, మోడెం ఐలయ్య, సుధాకర్, జన్ను రవీందర్, పోతరాజు ప్రభాకర్, ప్రకాష్ సార్, వేణు, కిషోర్, వేల్పుల సాంబయ్య, వెలుసోజు సురేష్, దాడి సదానందం, చిన్నస్వామి

# వరదలు రాకుండా ప్రత్యేకచర్యలు

## - మణుగూరు కోడిపుంజులవాగు పూడికతీత పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 15 :*

మణుగూరు మండలంలో వరదముంపును అరికట్టేందుకు ముందస్తుగానే ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నట్లు అందులో భాగంగానే కోడిపుంజులవాగు, మొట్లవాగు, కట్టువాగుల పూడికతీత పనులను ప్రారంభించినట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలంలోని కోడిపుంజులవాగు పూడికతీత పనులను ప్రారంభించి మాట్లాడారు. ప్రత్యేకంగా రూ.60లక్షల అంచనావ్యయంతో పూడికతీత పనులు నిర్వహిస్తున్నట్లు ఇందుకు సింగరేణి యాజమాన్యం సీఎస్ఆర్ కింద రూ.60లక్షలు మంజూరుచేసిందన్నారు. ఇప్పటికే కట్టువాగు, మొట్లవాగుల పూడికతీత పనులను ప్రారంభించామని, ఇందుకు కూడా సింగరేణి యాజమాన్యం సుమారు రూ.85లక్షల సీఎస్ఆర్ నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. గత ఎడాది భారీవర్షాల కారణంగా మండలంలో సుమారు 200ఇండ్లవరకు వరదముంపుకు గురై ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారని, ముంపుకు గురైన ప్రతి కుటుంబానికి నష్టపరిహారంగా రాష్ట్రప్రభుత్వం రూ.15,500 ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ రమేష్బాబు, ఏఈ సక్రూ, మణుగూరు మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, తరుణ్రెడ్డి, శివసైదులు, కూచిపూడి బాబు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 15 :*

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు ఆదివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.4.10లక్షల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, తరుణ్రెడ్డి, శివసైదులు, కూచిపూడి బాబు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వధించిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 15 :*

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం దుమ్ముగూడెం మండలం లచ్చిగూడెం గ్రామంలోని పెనుబల్లి శ్రీను-సుజాత దంపతుల కుమార్తె భవ్యశ్రీ ఓనీల అలంకరణ వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వధించారు. అనంతరం నూనత వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓంకారి బాపుకు సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 15 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీలో వెల్ఫేర్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తూ బదిలీపై శ్రీరాంపూర్ ఏరియాకు వెళుతున్న ఓంకారి బాపును ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ వైస్ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు, బంగారి పవన్కుమార్, మస్తాన్, రాము, శ్రీనివాస్, రమేష్, గఫూర్, భిక్షపతి, ఇమ్రాన్, కళ్యాణ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను అప్పగించిన హన్మకొండ ఇన్స్పెక్టర్

*జూన్ 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*




హన్మకొండ పరిధిలో వివిద చోట్ల సెల్ ఫోన్స్ పోగొట్టుకున్న 11 మందికి వారి సెల్ ఫోన్స్ ను సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి సెల్ ఫోన్స్ ను అట్టి యజమానులకు సీఐ మచ్చ శివకుమార్ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఎస్ఐలు హెడ్ కానిస్టేబుల్ లు కానిస్టేబుల్ లు పాల్గొన్నారు.

# నూతన కార్ టాక్సీ యూనియన్ అధ్యక్షునిగా పటేల్ రాజు నియామకం

*పర్వతగిరి, జూన్ 15, ప్రభాతవార్త*



పర్వతగిరి మండల నూతన కార్ టాక్సి యూనియన్ కమిటిని ఆదివారం ఎన్నుకున్నారు. నూతన కార్ టాక్సీ యూనియన్ అధ్యక్షులుగా పటేల్ రాజు, ఉపాధ్యక్షులుగా దొంతరబోయిన రాకేషన, కార్యదర్శిగా మాడూరి రాము, కోశాధికారిగా గూడెల్లి ప్రశాంత్ ఎన్నికల ద్వారా నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన అధ్యక్షులు, పటేల్ రాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలు వమ్ము చేయకుండా యూనియన్ పరంగా ఎలాంటి సమస్యలు ఇబ్బందులు ఎదురైనా ముందుండి పరిష్కరించే విధంగా పనిచేస్తానని తెలిపారు. నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాసాని భాస్కర్, సాంబరాజు, సిద్దు, అంబటి కుమార్, బందారపు సాంబరాజు, చిరుత రాజు, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ములుగు వార్త

## జిల్లా విద్యుత్ శాఖ అధికారుల నూతన చరవాణి నెంబర్లు

ములుగు జిల్లా బ్యూరో్

ప్రభాత వార్త. ములుగు డివిజన్ పరిధిలోని విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న అధికారుల పాత నెంబర్ల స్థానంలో కొత్త ఫోన్ నెంబర్లు కేటాయించారని ములుగు డివిజనల్ ఇంజనీర్ పులుసం నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు ఏవైనా అవసరం ఉంటే ఈ చరవాణి నెంబర్ల ద్వారా సమాచారం తెలియజేయాలని ములుగు డివిజనల్ ఇంజనీర్ పులుసం నాగేశ్వరరావు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులకు అందజేసిన నూతన చరవాణి నెంబర్లు.

.డిఈ ములుగు 8712486760,
.ఏడిఈ ములుగు 8712486805,
.ఏఈ ములుగు 8712486796,
.ఏఈ మల్లంపల్లి 8712486792,
.ఏఈ వెంకటాపూర్ 8712486821,
.ఏఈ పసర 8712486806,
.ఏఈ తాడ్వాయి 8712486815,
.ఏడిఈ ఏటూరునాగారం 8712486783,
.ఏఈ ఏటూరునాగారం 8712486764,
.ఏఈ కమలాపూర్ 8712486784,
.ఏఈ కన్నాయిగూడెం 8712486782,
.ఏడిఈ వెంకటాపురం 8712486833,
.ఏఈ వెంకటాపురం 8712486824,
.ఏఈ వాజేడు 8712486831.

## ఖరీఫ్ సాగుకు రైతుల సమాయత్తం

**దుక్కులు పొతం చేసుకుంటున్న వైనం**

**విత్తనాలు ఎరువుల సేకరణ**



**ములుగు, జూన్ 15, ప్రభాతవార్త :** వాన కాలం సీజన్లు మోస్తారు వర్షాలు పడుతున్నడంతో రైతులు ఖరీఫ్ సీజన్ కు శ్రీకారం చుట్టారు. గత వారం రోజుల నుండి రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. వరి కోతల సమయంలో కురిసిన అకాల వర్షాల కారణంగా అతలాకుతలమైన రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించడంతో ఊపిరి పీల్చుకున్నారు. రబీ సీజన్ పూర్తి కావడంతో రైతాంగం తిరిగి ఖరీఫ్ సీజన్ ప్రారంభ పనులు మొదలెట్టారు. ట్రాక్టర్లతో దుక్కులు దున్నుతున్నారు. కొంతమంది రైతులు పచ్చిరొట్ట కోసం విత్తనాలు తెచ్చి పంట భూముల్లో వేస్తున్నారు. ట్రాక్టర్లతో పంట పొలాలను పొడి దుక్కులు దున్ని తయారు చేసుకుంటున్నారు. వరి, పత్తి, మొక్కజొన్న తదితర పంటల కోసం విత్తనాల సేకరణకు సన్నద్ధమవుతున్నారు. విత్తనాల సేకరణతో పాటు ఈ సీజన్ కు కావలసిన ఎరువులను సైతం ముందస్తుగా కొనుగోలు చేసి నిలువ చేసుకుంటున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ ఖరీఫ్ సీజన్లో అధిక దిగుబడులు సాధించే ఆర్థిక లాభాలు సాధించాలని లక్ష్యంతో రైతులు ముందుకు పోతున్నారు.

## మద్యం మత్తులో చిత్తవుతున్న యువత

**అడుగడుగున బెల్టు షాపులు,**

**గుడుంబా కేంద్రాలు పట్టించుకోని జిల్లా అధికార యంత్రాంగం**



**ములుగు, ఆగస్టు 15, ప్రభాతవార్త :** మద్యం మత్తులో యువత చిత్తవుతుంది. బండ రాళ్లను సైతం తుక్కు తుక్కు చేసే శక్తి కలిగి ఉన్న యువత మద్యం మత్తులో నిర్వీర్యం అవుతున్నారు. యువతే దేశానికి బలం అనే నానుడి రోజురోజుకు దిగజారిపోతుంది. ములుగు జిల్లాలో కొంతమంది యువకులు మద్యానికి బానిసలై తన అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసు కుంటున్నారు. యువకులతో పాటు ఏడవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదివే విద్యార్థులు సైతం, దావతుల పేరుతో మద్యం సేవించి శక్తిహీనులవుతున్నారు. తెల్లవారింది మొదలు బెల్ట్ షాపుల వద్దకెళ్లి ఒక పెగ్గు తాగందే వారి దయినందిన జీవితం ప్రారంభం కాదనేది నిర్వివాదంశం. ములుగు జిల్లాలో మండలానికి రెండు బ్రాండ్ షాపుల చొప్పున ఉండటంతో పాటు ఊరూరా బెల్ట్ షాపులు, గుడుంబా కేంద్రాలు ఉండడంతో యువకులు మద్యం సేవించి తమ విలువైన జీవితాలను పాడు చేసుకుంటున్నారు. ఊరులో ఉన్న బెల్టు షాపులను, గుడుంబా కేంద్రాలను తొలగించాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## ములుగు జిల్లాలో 81,874 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

**189 కోట్ల నగదుకు గాను 178 కోట్లు రైతులకు చెల్లింపు**

**రైతుల ఖాతాలో జమ కాని బోనస్ డబ్బులు**



**ములుగు, జూన్ 15, ప్రభాతవార్త :** గత రబీ సీజన్లో ప్రభుత్వం ములుగు జిల్లాలో 150 దాన్యం కొనుగోలు సెంటర్ల ద్వారా 81,874.320 మెట్రిక్ టన్నుల ధాన్యం కొలుగోలు చేశారు. ఈ మేరకు సివిల్ సప్లై అధికార యంత్రాంగం రైతుల నుండి ధాన్యం కొనుగోలు, రైతులకు చెల్లించిన నగదు వివరాలను ప్రభాతవార్తకు తెలిపారు. ములుగు జిల్లాలో గత రబీ సీజన్లో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు చేపట్టడం జరిగింది. రైతులకు కనీసం మద్దతు ధర ఏ గ్రేడ్ కు 2320 రూపాయలు, కామన్ రకం వరి ధాన్యానికి 2300 రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుంది. అలాగే ప్రతి క్వింటాలుకు రూపాయలు 500 చొప్పున బోనస్ సైతం ప్రభుత్వం చెల్లిస్తుంది. జిల్లాలో రైతుల నుండి సేకరించిన ధాన్యం 81874.320 మెట్రిక్ టన్నుల ధాన్యానికి రూపాయలు 189 కోట్ల రూపాయలు కాగా, 178 కోట్ల రూపాయలు ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు జిల్లా అధికారులు వెల్లడించారు. ఈ రబీ సీజన్ కు సంబంధించిన బోనస్ డబ్బులు ఇంతవరకు రైతుల ఖాతాలో జమ కావడం లేదని పేర్కొంటున్నారు. ఈ విషయంపై జిల్లా సివిల్ సప్లై అధికారులను వివరణ కోరగా, బోనస్ డబ్బులు క్వింటాలుకు రూపాయలు 500 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని, ఇట్టి డబ్బులు చెల్లింపు విషయంలో ప్రభుత్వానికి లాగిన్ అయి నివేదించినట్లు పేర్కొంటున్నారు. వీలైనంత త్వరలో బోనస్ డబ్బులు సైతం రైతుల ఖాతాలోకి జమ అవుతాయని వారు తెలిపారు

## పత్తిపల్లిలో టోలియా భవాని విగ్రహ ప్రతిష్టాపన

**బంజరులకు టోలియా భవాని ఆశీస్సులు**

**పత్తిపల్లి మాజీ ఎంపీటీసీ మహేష్ నాయక్**



**ములుగు, జూన్ 15, ప్రభాతవార్త :** టోలియా భవాని అనే వనదేవత పండుగను ప్రతి సంవత్సరం బంజరులు రంగ రంగ వైభవంగా జరుపుకుంటారు. ఈ సంవత్సరం ఆ తల్లి విగ్రహాలను కమ్యూనిటీ నృత్య నాట్యాలతో రంగ రంగ వైభవంగా జరుపుకున్నాం. ఇందులో భాగంగా పోరిక బాబురావు నాయక్, ఎంపీటీసీ మహేష్ నాయక్, రాజు నాయక్ స్వామి నాయక్ రాజేష్ మరియు కమ్యూనిటీ సభ్యుల ఆధ్వర్యంలో విజయవంతం జరిగింది.

## విద్యుదాఘాతంతో ఆవు దూడ మృతి

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



మండలంలోని బూరుగుపేట గ్రామపంచాయతీ పరిధిలో గల అందుగులమీది గ్రామానికి చెందిన రైతు భూనేని రమేష్ కి సంబంధించిన ఆవు దూడ విద్యుత్ షాక్ తో మృతి చెందింది. రైతు తెలిపిన వివరాల ప్రకారం.. సాయంత్రం మేతకు వెళ్లి వస్తుండగా తిమ్మాపూర్ పరిధిలో గల ట్రాన్స్ఫార్మర్ దగ్గర మేతకు వెళ్లి విద్యుత్ షాక్ కు గురైనట్లు తెలిపారు. వాటి విలువ రూ.70 వేలు ఉంటుందని, మృతి చెందిన ఆవు దూడను విద్యుత్ శాఖ అధికారులు పంచనామా చేశారు. ప్రభుత్వం తనకు అండగా ఉండి ఆర్థిక సాయం అందించాలని రైతు కోరారు.

## దండోరా జెండా.. అణగారిన వర్గాలకు అండ

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):





78 యేండ్ల స్వతంత్ర భారతదేశంలో 30 ఏళ్లుగా సజీవంగా నిలబడి లక్ష్యాన్ని ముద్దాడిన ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమే అని, ఈ ముప్పై ఏళ్ల కాలంలో దండోరా జెండా సమస్త పీడిత అణగారిన వర్గాలకు అండగా నిలిచిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ఇంచార్జీ చాతాళ్ళ రమేష్, ఎమ్ఎస్పి జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యామ్ లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎమ్ఎస్పి జిల్లా కార్యదర్శి కడపాక శ్యామ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భవించిన తరువాత, మంద కృష్ణ తన పేరు పక్కన మాదిగ అని చేర్చుకున్న తరువాత మాదిగ సమాజానికి ఎనలేని ధైర్యం కలిగిందని, ఆ ధైర్యంతోనే మాదిగలంతా తమ పేరు పక్కన కులం పేరు చేర్చుకొని ఆత్మ గౌరవాన్ని చాటుకున్నారని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీ రిజర్వేషన్ల జనాభా ప్రాతిపదికన అందక పోవడం వల్లనే మాదిగలు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారని, కనుక జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించాలని మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ముప్పై ఏళ్ళు రాజీలేని పోరాటం సాగిందని, ఆ పోరాట ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చిందని, దాని ద్వారా మాదిగలకు 9శాతం రిజర్వేషన్లు దక్కాయని, ఎన్నో త్యాగాల ద్వారా సాధించుకున్న రిజర్వేషన్ ఫలాలు మాదిగ విద్యార్థులు నిరుద్యోగులు అందిపుచ్చుకొని అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి రావాలని పిలుపునిచ్చారు. అలాగే ఎస్సీ వర్గీకరణతో పాటు ఆరోగ్యశ్రీ, వికలాంగులు, వృద్దులు, వితంతువుల, ఒంటరి మహిళల పెన్షన్లు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళల భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు మొదలగు ఎమ్మార్పీఎస్ సాధించి అన్ని వర్గాలకు అండగా నిలిచిందని, కనుక దండోరా జెండా సమస్త అణగారిన వర్గాలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ నేపథ్యంలో జూలై 7న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా చేసుకోవాలని, ప్రతి గ్రామంలో దండోరా జెండా ఆవిష్కరణలు చేయాలని, ప్రతి గ్రామంలో సభలు జరిపి ఉద్యమానికి తోడుగా ఉన్న అన్ని కులాల పెద్దలను సత్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్, అనిల్, అశోక్, రమేష్, భాస్కర్, శ్రీనివాస్, విజేందర్, కిరణ్, బద్రి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రాలను ఆవిష్కరించిన కెవిపిఎస్ నాయకులు

చిట్యాల, జూన్ 15, ప్రభాతవార్త

కెవిపిఎస్ నల్లగొండ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంటెపాక కృష్ణ విజ్ఞప్తి చేశారు. ఆదివారం కెవిపిఎస్ కరపత్రాలను ఆయన విడుదల చేశారు. జిల్లా స్థాయి క్లాసులకు సంఘం రాష్ట్ర కార్యదర్శి టీ స్కై లాబ్ బాబు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండేటి శ్రీను,పాలడుగు నాగార్జున తదితర నాయకులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో, బోడ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇండ్ల అక్రమాలపై రాస్తారోకో

అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి. ..
ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపులో జరిగిన అవినీతి అక్రమాలను అరికట్టాలి..
..రైతులకు సకాలంలో రైతు భరోసా చెల్లించాలి..
..రైతులకు సన్న ధాన్యాకిచ్చే బోనస్ వెంటనే చెల్లించాలి..
..రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సకాలంలో అందించాలి..
..ప్రజాపాలన అని చెబుతూనే కాంగ్రెస్ పాలనల్లో పేదలకు అన్యాయం..
..మంత్రి సీతమ్మ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట...
అధికారంలో ఉన్నప్పుడు మరో మాట.
..మాట ఇచ్చి తప్పడం కాంగ్రెస్ కే చెల్లుతుంది..
..అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించకపోతే ఉద్యమాన్ని ఉదృతం చేస్తాం.
..బడే నాగజ్యోతి ..బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి!!
మాజీ జడ్పి చైర్ పర్సన్,



**తాడ్వాయి ప్రభాతవార్త జూన్ 15** పేదలకు నీఢనిచ్చేందుకు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లపంపిణిలో అక్రమాలు జరిగాయని బి ఆర్ ఎస్ మండిపడింది. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని నార్లాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి , మాజీ జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరుతూ గ్రామస్తులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీని నెరవేర్చ లేదని, ఇటీవల కాలంలొ ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పూర్తిగా అనర్హులకే కేటా యించారని, ఈ ప్రభుత్వం పై బడే నాగజ్యోతి మండిపడ్డారు.అసలైన లబ్దీదారులను జాబితాలో చేర్చకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, డబ్బులు చెల్లించిన వారికే ఇందిరమ్మ ఇండ్లు కట్టపెట్టారన్నారు. ప్రజల పక్షాన నిలబడి ప్రజలకు న్యాయం చేయాలని నాగజ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు... గ్రామాలలో నిరుపేదలకు అందించకుండా అనర్హులకే అందించారని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఓటర్లను మభ్యపెట్టి ఓట్లు వేయించుకోవాలని చూస్తే ఊరుకునేదే లేదన్నారు,,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు అయిన కూడా ఏ ఒక్క పథకం కూడా సక్రమంగా అమలు చేయలేదని ఆమె అన్నారు. రైతులకు సకాలంలో రైతు భరోసా చెల్లించ లేదని, సన్న ధాన్యానికి ఇచ్చే 500 బోనస్ వెంటనే చెల్లించాలని, రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందించాలని ఆమె కోరారు. మంత్రి సీతమ్మ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారంలో ఉన్నప్పుడు మరో మాట మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆమె ఆరోపించారు . మాట ఇచ్చి తప్పడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్యనే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలు అర్హులకు అందించకుండా ఎన్నికల స్టంట్ గా విడుదల చేసి ప్రజలను మభ్య పెడితే ఊరుకునేది లేదన్నారు ప్రభుత్వ పథకాలు అర్హులకు చెందకుంటే ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈవిషయం పోలీసులకు తెలవడంతో పస్రా సీ ఐ రవీందర్ తాడ్వాయి ఎస్సై ఆద్వర్యంలొ పోలీసులు రాస్తారోకొను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్, మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి , బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దండగల మల్లయ్య, మాజీ ఎంపిటిసి కుక్కల శ్రీను, మాజీ సర్పంచ్లు గొంది శ్రీధర్, శివరాజ్, గుర్రం రామ సమ్మి రెడ్డి, మేడారం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ కాక లింగయ్య, అజ్మీరా రతన్ సింగ్, మొక్క భాస్కర్, జీడి బాబు, గోపాలపురం సతీష్, సుభాష్ రెడ్డి, పత్తి గోపాల్ రెడ్డి, కొమురయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు లబ్ది దారులు అధైర్య పడవద్దు

మాజీ జెడ్పిటిసి గుమ్మడి సమ్మయ్య .



**మంగపేట జూన్15, ప్రభాతవార్త.** మంగపేట మండలంలో అర్హులైన నిరుపేదలు అందరికీ ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ఇప్పటికే మంత్రి సీతక్క చెప్పారని లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీదని ప్రజలు ఎవరు అధైర్య పడద్దని మాజీ జెడ్పిటిసి సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. గత కొంత కాలంగా మండలంలో టిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఇందిరమ్మ ఇండ్లపై రాద్ధాంతం చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఇండ్లు లేని నిరుపేదల గురించి సర్వే నిర్వహించా రని ఆ సర్వేలో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించినట్టు తెలిపారు. ప్రభుత్వ పాలసీలో భాగంగా నియోజకవర్గానికి సంవత్సరానికి 3,500 ఇండ్లను మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ములుగు నియోజక వర్గానికి దాదాపుగా 4 వేల ఇండ్లను విడుదల చేసినట్టు తెలిపారు. అయితే మొదటి విడతగా ఆయా గ్రామాల్లోని పూర్తిగా ఇండ్లు లేని నిరుపేదలను ఇల్లు లేనివారిని గుర్తించి మట్టి ఇండ్లను గుర్తించి మొదటి విడతలో వారికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. మరి కొన్ని ఇండ్లను రెండో విడత ఆ తర్వాత మూడో విడతలలో మంజూరు చేయడం జరుగు తుందన్నారు. మొదటి విడుదల వచ్చిన ఇండ్లను చూసి కొంత మంది లబ్ధిదారులు ఆందోళన చెంది ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఆరోపణ చేస్తున్నారని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ దేనని అందుకు కట్టుబడి ఉన్నట్టు సోమయ్య తెలిపారు మొదటి విడత అనంతరం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ళను మహిళలకు మంజూరు చేయనున్నట్టు ఆయన వివరించారు. మొదటి విడతలో వచ్చిన ఇండ్లను చూసి బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని గత పది ఏళ్ల కాలంలో నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇల్లు ఇస్తామని మభ్యపెట్టి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుంటే ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక నిరుపేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి లేనిపోని మాటలు చెప్పి ప్రజలు ఆందోళనకు గురయ్యేలా ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు ఇప్పటికైనా బీ ఆర్ఎస్ నాయకులు తమ తప్పుడు ప్రచారాలను మానుకోవాలని నిరుపేదలైన ప్రతి ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ఇండ్లను ఇచ్చి తీరుతామని ప్రజల వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ నాయకులు మాటలు అస్సలే నమ్మవద్దని ఆయన కోరారు

# వాహన దారులు హెల్మెంట్ ధరించాలి

**మంగపేట జూన్15, ప్రభాత వార్త** మంగపేట మండలంలోని వాహన దారులు అందరూ తప్పని సరిగా, విధిగా హెల్మెట్లు ధరించాలి మంగపేట మండలం ప్రజలకు పోలీసు విజ్ఞప్తి చేశారు. కమలాపురం లోని వాహన దారులకు మంగపేట ట్రైనింగ్ ఎస్ ఐ. శ్రీకాంత్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని కాబట్టి మనం చేస్తున్న చిన్న చిన్న పొరపాట్లు మన ప్రాణానికి ముప్పుగా మారుతిన్నాయని దానిలో ముఖ్యంగా హెల్మెట్ ధరించక పోవడం కావున ప్రజల విధిగా హెల్మెట్ ధరించి వాహన చట్టాలను గౌరవిస్తూ ప్రయాణం సాగించాలని కోరుతున్నాంమంగపేట పోలీస్ పరిధిలో ఇటీవలే జరిగిన లోక్ అదాలత్ 70 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ లో ములుగు మెజిస్ట్రేట్ ఫైన్ వేశారు. పది మందికి మూడు రోజులు జైలు శిక్ష విధించారు కావున అందరూ హెల్మెంట్ ధరించాలని , అదేవిధంగా మందు తాగి వాహనాలు నడపరాదని పోలీసులు హెచ్చరించారు.



# రామప్పలో భక్తుల సందడి

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



మండలంలోని ప్రపంచ ప్రసిద్ధి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన చారిత్రాత్మక రామప్ప దేవాలయంలో ఆదివారం పర్యాటకుల సందడి నెలకొంది. ఆదివారం సెలవు దినం కావడంతో రామప్పకు అధిక సంఖ్యలో భక్తులు సందడి చేశారు. వివిధ ప్రాంతాల నుంచి పర్యాట కులు తరలివచ్చి రామప్ప రామ లింగేశ్వరస్వామి కి పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందించగా, టూరిజం గైడ్లు ఆలయ విశిష్టత, చరిత్ర, శిల్పకళా నైపుణ్యం గురించి పర్యాటకులకు వివరించారు. అనంతరం రామప్ప సరస్సు కట్టకు చేరుకొని ప్రకృతి అందాలను తిలకించారు.

# కేటిఆర్ కి మద్దతుగా చలో తెలంగాణ భవన్



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి ఏసీబీ మరోసారి నోటీసులు ఇవ్వడాన్ని భారాస మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏసీబీ అధికారులు గతంలో ఒకసారి కేటీఆర్ ని ఫార్ములా ఈ రేస్ లో సుదీర్ఘంగా విచారించి ఏమీ తేల్చలేకపోయిన సజావుగా సాగిందని, ఇందులో ఎలాంటి అక్రమాలు జరుగకున్నా, ఎటువంటి అవినీతి చోటుచేసుకోకున్నా కేటీఆర్ ని మళ్లీ విచారించడం ఇది కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర అని అన్నారు. కేటీఆర్ కి మద్దతుగా నేడు మండలవ్యాప్తంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉదయం 9గంటలకు హైదరాబాద్ తెలంగాణ భవన్ కు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# బీఎస్ఎస్ఎల్ వైరు అక్రమ వాడకం



**మంగపేట జూన్15, ప్రభాతవార్త ,** గత నాలుగు సంవత్సరాల నుండి కమలాపురం నుండి రాజుపేట వరకు బిఎస్ఎన్ఎల్ కు సంబంధించిన అండర్ గ్రౌండ్ కేబుల్ లో జియో హాత్వే సంబంధించిన కేబుల్ టీవీ సిగ్నల్ ను దొంగతనంగా నడుపు తున్నారని కొందరు ఆరో పిస్తున్నారు. ఈ విషయాన్ని బిఎస్ఎన్ఎల్ వాళ్లకు కొందరు కంప్లైంట్ చేయగా ఈ విషయాన్ని పైకి తెలవకుండా గుట్టుచప్పుడు కాకుండా శనివారం మధ్యాహ్నం 11 గంటలకు మూడు చోట్ల బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు వైర్లు కట్ చేసినారు కట్ చేయగానే రాజుపేట వరకు టీవీలో ఆగిపోయినాయి మల్లూరు చుంచుపల్లి వాడగూడెం పాలాయగూడెం రమణక్కపేట రాజుపేట దోమడ ఇతర గ్రామాల్లో సిగ్నల్ కేబుల్ టీవీ సిగ్నల్ ఆగింది బిఎస్ఎన్ఎల్ వాళ్లు కట్ చేసిన ఏరియా ఒకటి మల్లూరు సబ్స్టేషన్ ముందు బ్రిడ్జి పక్కన రెండు చుంచుపల్లి హాస్పిటల్ వద్ద మూడు రాజుపేట పాత కెనరా బ్యాంక్ పక్కన వీటికి సంబంధించిన పక్కా ఆధారాలు ఉన్నట్లు తెలుపుతున్నారు. ఇందులో బిఎస్ఎన్ఎల్ లో పనిచేసే అధికారులు జియో హాత్వే కేబుల్ ఆపరేటర్లు తో కుమ్మక్కై నడిపినారు కొన్ని లక్షల రూపాయల నష్టం బిఎస్ఎన్ఎల్ కు నష్టం జరుగుతుంది అని తెలిపారు. అక్రమం వేర్లు వాడుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.


# అభివృద్ధి దాత పారిశ్రామిక వేత్త మోహన్‌రావు హఠణ్మరణం

**-పుట్టిన ఊరిపై ఎంతో మమకారం**

**-లింగగిరితో పాటు నియోజక వర్గంలో అభివృద్ధికి మారుపేరు**

**-కోవిడ్ మృతులకు అండగా నిలిచి ఆర్థిక సహాయం**

**-దొడ్డ మృతితో గ్రామంలో విషాదచాయలు**



దొడ్డ మోహన్‌రావు నిర్మించిన గుడి



చెన్నారావుపేట, జూన్ 15, ప్రభాతవార్త

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ముందుంటూ ఉన్నఊరు కన్నతల్లిలాగ మమకారాన్ని వదులుకోలేక అభివృద్ధే లక్ష్యంగా అడుగులు వేసిన అభివృద్ధి ప్రధాత పారిశ్రామిక వేత్త దొడ్డ మోహన్‌రావు(76) హఠణ్మరణం చెందిన విషాదకర సంఘటన మండలంలోని లింగగిరి గ్రామంలో నెలకొంది. హైదరాబాద్‌లో ఉంటున్న పారిశ్రామికవేత్త మోహన్‌రావు శనివారం రాత్రి గుండెపోటు రావడంతో ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూనే మృతిచెందినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

**-గ్రామస్థాయి నుండి హైదరాబాద్‌లో పారిశ్రామిక వేత్తగా....**

కాగా గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగిన మోహన్‌రావు నర్సంపేటలో పాఠశాల విద్యనంతరం విద్యాభ్యాసం వరంగల్‌లోని నిట్(ఆర్ఇసి)లో ఉన్నత చదువులు చదివి పట్టాపొందాడన్నారు. అనంతరం తన యొక్క శక్తి సామార్థ్యలు మేథస్సు తో హైదరాబాద్‌కు వెళ్లాడన్నారు. అక్కడే సైమండ్ ల్యాబోరేటరి లిమిటెడ్ కంపెనిని ఏర్పాటు చేసి ఎంతో మందికి ఉపాధి అవకా శాలు కల్పించాడన్నారు. ఈ ప్రాంతం నుండి ఎంతో మంది నిరుద్యోగులు ఇదే కంపెనీలో ఉపాధి పొందుతున్నారు.

**-పుట్టిన ఊరిపై ఎంతో మమకారం....**

పల్లెలు వదిలి పట్టణాలకు వలసలు వెళుతున్న నేటి రోజుల్లో మోహన్‌రావు హైదరాబాద్‌లో ఉన్నప్పటికి ఆయన ఎప్పుడు పుట్టిన ఊరు లింగగిరి గురించే ఆలోచించేవాడన్నారు. ఈ క్రమంలో గ్రామంలోని 15 సంవత్సరాల క్రితం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రూ. 30లక్షల వ్యయంతో రైతు భవనాన్ని ఏర్పాటు చేశాడన్నారు. అలాగే గ్రామంలో సీసీ రోడ్లను సొంత ఖర్చులతో నిర్మించాడన్నారు.

**-శ్రీచెన్నకేశవస్వామి గుడి నిర్మాణదాత...**

కాగా గ్రామంలో శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి పునర్నిర్మాణం మోహన్‌రావు ద్వారానే సాధ్యమైందని గ్రామస్తులు అన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి గుడి నిర్మాణంతో పాటు భక్తుల సౌకర్యార్థం కమ్యూనిటి భవనం రోడ్ల నిర్మాణం చేపట్టాడన్నారు. అలాగే హరితహారంలో భాగంగా 8వేల మొక్కలను నాటించి ప్రకృతిని కాపాడారన్నారు. గ్రామంలోని చెరువుల పునరుద్ధరణ కొరకు కోటి యాభై లక్షలు విరాళంగా ఇచ్చాడన్నారు.

**-కోవిడ్ మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం....**

కోవిడ్ మహమ్మారి విజృంభించిన వేళ ఎంతో మంది ప్రజలు బలైపోయారు. అలాంటి వారి కుటుంబాలను ఆదుకునేందుకు మోహన్‌రావు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. నర్సంపేట నియోజకవర్గ పరిధిలో సుమారు 40మంది కోవిడ్ మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున అందించారు. అదేకాకుండా గ్రామంలో ఆపదలో ఉన్న పేదలను ఆదుకునేందుకు ఎప్పుడు ముందుండే వాడన్నారు.

**-నియోజకవర్గంలో అభివృద్ధికి సహకారం....**

సొంత ఊరులోనే కాకుండా నియోజకవర్గంలో సైతం మోహన్‌రావు అభివృద్ధికి అండగా నిలిచాడని పలువురు పేర్కొన్నారు. నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ కళాశాల ఏర్పాటుకు 20 ఎకరాల స్థలాన్ని ఉచితంగా అందించాడన్నారు. మాదన్నపేట చెరువు కట్టపై శివాలయాన్ని నిర్మించి అభివృద్ధికి కృషి చేశాడన్నారు. ఇవే కాకుండా విద్య వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చాడన్నారు.

**-గ్రామంలో విషాదచాయలు....**

మోహన్‌రావు అకాల మరణం చెందాడని విషయం తెలియడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఆయన అంత్యక్రియలు హైదరాబాద్‌లో చేస్తుండటంతో గ్రామస్తులు అధిక సంఖ్యతో తరలివెళ్లి ఆయన అంతిమయాత్రలో తరళివెళ్లి నివాళ్లర్పించారు. ఆయనతో పాటు తమకున్న అనుభవాన్ని, చేసిన అభివృద్ధిని స్మరించుకుంటూ ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయామంటూ కన్నీరు పెట్టుకున్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట, జూన్ 15, ప్రభాతవార్త



మండలంలోని లింగాపురం గ్రామంలో మృతుడి కుటుంబాన్ని బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆదివారం పరామర్శించారు. గ్రామానికి చెందిన ముత్యాల సాంబయ్య ఇటీవలే మృతిచెందారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ గ్రామానికి చేరుకొని చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు నూనె రంజిత్‌కుమార్, మారపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఈఐఆర్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నెక్కొండ, జూన్ 15, ప్రభాతవార్త




మొబైల్ పోగొట్టుకున్న వారు సిఈఐఆర్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ మహేందర్‌ను అన్నారు. ఆదివారం సిపిఎస్ఆర్ ఆదేశాల మేరకు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా సుమారు లక్ష రూపాయల విలువ చేసే 5 మొబైల్ ఫోన్లను ట్రేజ్ చేసి పోస్టు పోయిన వారికి అప్పగించా రు. అప్పగించిన వారిలో నెక్కొండ గ్రామానికి చెందిన ఈదునూరి దిలీప్, రాపాక కట్టయ్య, నెక్కొండ గ్రామానికి చెందిన మూడు విజయపాల్, గెట్పల్లి గ్రామానికి చెందిన మేడి రాజు, రావుల వినయ్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సిఈఐఆర్ పోర్టల్‌ను ఉపయోగించుకొని తమ పోగొట్టుకున్న మొబైల్‌ను తిరిగి పొందవచ్చని అన్నారు.

## పారిశ్రామిక వేత్త దొడ్డ మోహన్‌రావుకి నివాళ్లర్పించిన బిఆర్ఎస్ నాయకులు

నర్సంపేట, జూన్ 15, ప్రభాతవార్త



దాత ప్రముఖ పారిశ్రామికవేత్త దొడ్డ మోహన్‌రావు మృతిపట్ల బిఆర్ఎస్ నాయకులు నివాళ్లర్పించారు. పట్టణంలో అమర వీరుల స్థూపం వద్ద దొడ్డ మోహన్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి సర్పంచ్ నల్లమనోహర్‌ఱెడ్డి, బీఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, పార్టీ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్, బండి రమేష్, మండల శ్రీనివాస్, ఎండి.పాషా, పెండెం వెంకటేశ్వర్లు, గండె చంద్రమౌళి, పుల్లూరి స్వామిగౌడ్, పెండ్యాల యాదగిరి, అప్పాల సుదర్శన్, చుక్క అనిల్, బీరం నాగిరెడ్డి, సంపంగి సాంబయ్య, ఐలోని శ్రీను, గిరగాని సాంబయ్యగౌడ్, మునిగాల కళాధర్‌రావు, బగ్గి రాజు, తాబేటి శంకర్‌గౌడ్, నల్ల రవీందర్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## లింగగిరి బీటీ రోడ్డు పనులు ప్రారంభం


చెన్నారావుపేట, జూన్ 15, ప్రభాతవార్త

మండలంలోని లింగగిరి గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణ పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారి జల్లి బస్టాండు నుండి శంకరంతండా లింగగిరి క్రాస్‌రోడ్డు వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. కంకర పోసి మిగతా పనులు ఆలస్యం అయ్యాయి. దీంతో ఎట్టకేలకు బీటీ రోడ్డు నిర్మాణ పనులను మాజి ఎంపిపి కేతిడి వీరారెడ్డి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రోడ్ల విస్తరణ వేగంగా జరుగుతుందన్నారు. ప్రయాణికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. త్వరలోనే ఆయా మార్గాల్లో ఆర్టీసి బస్సులు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సూదిని అజయ్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బాదావత్ బాలునాయక్, జరుపుల బిక్షం, జక్క వెంకన్న, యాకుబ్‌పాషా, నూనె సాంబయ్య, బాలు, కిషన్, శివ తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కళను నిజం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే

నల్లబెల్లి, జూన్ 15, ప్రభాతవార్త

అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు సొంతింటి కళను నిజం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మేడపల్లి, రాంపూర్, నారక్కపేట గ్రామాలలో ఆదివారం ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజ కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులు మంజూరి పత్రాలను అందజేయడంతో పాటు గృహ నిర్మాణానికి భూమిపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజకీయాలకు తావులేదని పార్టీలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహం తప్పనిసరిగా అందజేయబడుతాయని ఆయన పేర్కొన్నారు. నిరుపేదలకు అందని ద్రాక్ష పండులా ఉన్న సొంతింటి కళ ఇందిరమ్మ రాజ్యం, కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ గృహ నిర్మాణ ప్రక్రియ నిరంతర ప్రక్రియని దశల వారిగా మరిన్ని ఇందిరమ్మ గృహాలను నిర్మించి తీరుతామని ఆయన హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వేముల సాంబయ్యగౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, నాయకులు మాలోతు రమేష్, జిల్ల మునేందర్, మార్కెట్ కమిటి సభ్యురాలు జ్యోతి, మాజి ఎంపిటిసి మోహన్, ఇందిరమ్మ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్‌ఫామ్ సాగుపై ప్రభుత్వ ప్రోత్సాహం

**- తక్కువ పెట్టుబడి.. అధిక లాభం..**

**- భారీ రాయితీతో డ్రిప్‌పరికాల అందచేత**

**- సబ్సిడీపై మొక్కలుపంపిణీ**

**- అంతరపంట సాగుకు రాయితీ**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ ఫామ్‌సాగు విస్తరణపైన దృష్టి సారించి దేశంలోనే మన రాష్ట్రం మొదటిస్థానంలో ఉండేలా రైతులను ప్రోత్సహిస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.దేశానికే సరిపడా ఫామ్ ఆయిల్ ఉత్పత్తి చేసే సామర్థ్యం రైతులకు ఉందని గమనించి ఉద్యాన శాఖ ద్వారా మొక్కలతో పాటు పంట సాగుకు అవసర అయ్యే డ్రిప్ ఇరిగేషన్ సిస్టంని రాయితీ పైన అందిస్తుందన్నారు.మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటల వైపు రైతులను మళ్లించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తూ ఇందుకోసం అవసరమైన పెట్టుబడి సాయాన్ని రైతులకు అందజేస్తోందన్నారు.మొక్కల అందజేత నుంచి ఎరువులు, డ్రిప్పు పరికరాలు, అంతర పంటల సాగు తదితర వాటికి ప్రభుత్వం ప్రోత్సహకాలు ఇస్తోందని, ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం, బీసీ రైతులకు 90శాతం, ఇతర వర్గాల రైతులకు 80శాతం చొప్పున రాయితీ సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.నాటిన నాల్గవఏట నుంచి 30ఏళ్ల వరకూ రైతులకు ఆయిల్ ఫామ్‌తోటల ఫలసాయం అందుతుందన్నారు.

**- జిల్లాలో ఆయిల్‌ఫామ్ సాగు వివరాలు..:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ఎమ్ఈఒ ఓపి పథకంకింద ఇప్పటి వరకు 2073మంది రైతులు, 7055ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేపట్టారు. జనగామ 660.35 ఎకరాలు, నర్మెట-338.04 ఎకరాలు, బచ్చన్నపేట- 885.67ఎకరాలు, తరిగొప్పుల-338 ఎకరాలు, దేవరుప్పుల-621.39ఎకరాలు, కొడకండ్ల-329.46 ఎకరాలు, పాలకుర్తి -744.56 ఎకరాలు, జఫర్గఢ్-488.14 ఎకరాలు, లింగాలఘనపూర్-727.05 ఎకరాలు, రఘునాథపల్లి -929.96ఎకరాలు, స్టేషన్‌ఘనపూర్ -571.90 ఎకరాలు, చిల్పూర్- 338.53 ఎకరాలలో పంట సాగుచేస్తున్నారు. 2025-26సంవత్సరంలో 3500ఎకరాలు లక్ష్యం కాగా, ఇందుకు గాను 663మంది రైతులని ,3060 ఎకరాలకు ఆయిల్ ఫామ్‌సాగు చేయుటకు గుర్తించారు.

**- ఆయిల్ ఫామ్ సాగుతో అధిక రాబడి..: పి.అనంతరావు, సుజాత (ముత్తారం, పాలకుర్తి)**

గతంలో పత్తి, మిర్చి సాగు చేసేది. కానీ తక్కువ ఆదాయం, మార్కెట్ ధర తక్కువ ఉండడం, అకాల వర్షాలవల్ల పంటనష్టం వాటిల్లింది. అందుకోసం ఈసారి జూన్, 2021వ సంవత్సరంలో ఆయిల్ ఫామ్ పంటను 36ఎకరాలలో వేశాం. గెలల ఉత్పత్తి 140 మెట్రిక్ టన్నులు కాగా, రూ. 24,00,833 స్థూల రాబడితో మిగిలిన నికర ఆదాయం రూ. 10,00,833/ దీంతో పాటు జిల్లా ఉద్యాన వనశాఖ నుంచి ఆయిల్ ఫామ్ సాగుకు ఎకరానికి రూ.4200/ అందించారు. ఈ ఆయిల్ ఫామ్‌సాగుతో అధిక రాబడి సాధిస్తున్నాం

**- రైతు పండించిన అంతర పంటల వివరాలు..:**

మొక్కజొన్న, శనగలు మొదలగు పంటలు 15ఎకరంలో పండించడం ద్వారా ఈ రైతు ఉత్పత్తి 10మెట్రిక్ టన్నులు ఉత్పత్తి సాధించారు.దీనికిగాను రైతు కు అయినటువంటి ఖర్చులు 30వేలు. ఈ పంటల ద్వారా వచ్చిన స్థూల రాబడి 70వేలు, నికర ఆదాయం రూ.40వేలు.దీనితో పాటు జిల్లా ఉద్యాన శాఖ ఆయిల్ ఫామ్ సాగు చేసినందుకు మొదటి నాలుగు సంవత్సరంలో 4200 రూపాయలు/ ఎకరంకి చొప్పున మొత్తం 36ఎకరాలకు రూ.6,04,800/ రాయితీ ఇవ్వడం జరిగింది.ఈ రైతు ఆయిల్ పామ్ మొక్కలకు నీరు బిందు సేద్యం ద్వారా అందించి, సేంద్రియ ఎరువులను వాడుకుంటూ అధిక దిగుబడి సాధిస్తున్నారు.వీటితో పాటు సిఫారసు చేయబడిన రసాయన ఎరువులు అయినటువంటి యూరియా, సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, పొటాష్, సూక్ష్మపోషకాలు మెగ్నీషియం సల్ఫేట్, బోరాన్‌లను క్రమం తప్పకుండా అందించడం ద్వారా మొక్కలు ఆరోగ్యంగా ఎదిగి మంచి దిగుబడులను ఇస్తున్నాయి.దీనివలన రైతు ఆదాయం పెరగడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు 42మంది రైతులు 310మెట్రిక్ టన్నులు గెలలను ఫ్యాక్టరీకి తరలించారు. పెద్ద, చిన్నసన్న కారు రైతులు ఎవరైనా ఆయిల్‌ఫామ్ పంటను వేసి అధిక దిగుబడులతో పాటు అధిక ఆదాయాన్ని పొందవచ్చు.

**- ఆయిల్‌ఫామ్ పంట వేసేందుకు రైతులు సంప్రదించాల్సిన నెంబర్లు..:**

ఎస్.శంకర్ (జిల్లా ఇంఛార్జి ఆయిల్ ఫెడ్-8374449386), ఎ.సాయిరక్షిత్‌రెడ్డి (జిల్లా కో-ఆర్డినేటర్-9370269609), జి.హరిబాబు (జనగామ, నర్మెట్ట ఫీల్డ్ ఆఫీసర్ - 7981754361), ఎస్.శశికుమార్ (బచ్చన్నపేట, తరిగొప్పుల ఫీల్డ్ ఆఫీసర్ -9502669980), జి.సురేష్ (స్టేషన్ ఘనపూర్,చిల్పూర్ ఫీల్డ్ ఆఫీసర్- 8919651559), పి.ప్రశాంత్‌రెడ్డి (రఘునాథపల్లి, లింగాలఘనపూర్ ఫీల్డ్ ఆఫీసర్- 9100215730), పి.వరుణ్ (పాలకుర్తి, జఫర్గడ్ ఫీల్డ్ ఆఫీసర్ -7093105417), ఆర్.హరికృష్ణ (దేవరుప్పుల, కొడకండ్ల ఫీల్డ్ ఆఫీసర్- 8790600852) ఎ.మహర్షి (ప్లాంట్ మానిటరింగ్ ఆఫీసర్ జనగామ, స్టేషన్‌ఘనపూర్ -9553606767), ఎస్.రాజేందర్ ( ప్లాంట్ మానిటరింగ్ ఆఫీసర్ పాలకుర్తి, స్టేషన్‌ఘనపూర్ - 7995497073).

## స్నేహితుల అపూర్వ సమ్మేళనం

*భీమదేవరపల్లి జూన్ 15 ప్రభాతవార్త:*

ముల్కనూరులో స్నేహితుల అపూర్వ సమ్మేళనం జరిగింది. ఆదివారం రోజున ప్రైవేట్ సమావేశ మందిరంలో 2006 విద్యా సంవత్సరం శ్రీ విద్యా భారతి ఉన్నత పాఠశాల విద్యార్థులు 18 సంవత్సరాల తర్వాత ఒకే చోట కలిసి చదువుకునే రోజుల్లో జరిగిన సంఘటనలను గుర్తుచేసుకొని సంతోషంగా స్నేహితుల కలయిక వేడుకను జరుపుకున్నారు. అనంతరం బోధించిన ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. మరణించిన స్నేహితులను గుర్తు చేసుకుని సుకొని స్నేహితులకు నివాళులర్పించారు. ఉరవ ఉపాధ్యాయులు వీరి యాదగిరి శ్రీనివాసరెడ్డి నరసయ్య చంద్రమోళి నరోత్తం రెడ్డి కిరణ్ శ్రీనివాస్ రాములు సత్యవతి లత పూర్వ స్నేహితులు అరుణ్ వంశీ రామకృష్ణ కిరణ్ మాధవరావు తిరుపతి శ్రీకాంత్ సదానందం అనిల్ శ్రీధర్ శిరీష ప్రియమణి అనూష దివ్య మానస తదితరులు పాల్గొన్నారు



## భూభాధితుల చేతిలో దళిత వ్యక్తి మృతి

*వరంగల్ క్రైం జూన్ 15 ప్రభాతవార్త*



భూకబ్జా చేసి బెదిరింపులకు పాల్పడడంతో మనస్తాపానికి గురైన పోలెపాక కుమారస్వామి నాలుగు రోజుల క్రితం పెట్రోల్ పోసుకుని ఆత్మహుతికి పాల్పడడం నగరంలో కలకలం సృష్టించింది. ఎంజిఎం హాస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు ఆదివారం మృతి చెందాడు. ఈ ఘటనతో మృతిని కుటుంబం బంధువుల కుటుంబాల్లో విషాదం ఛాయలు అలుము కున్నాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఖిలా వరంగల్ మండలం ఉర్సు రెవెన్యూ శివారులో వారసత్వంగా సంక్రమంచిన ఆరు ఎకరాల పై చిలుకు భూమి అమ్ముకోగా మిగిలిన 14గుంటల స్థలాన్ని బండి కుమారస్వామి మరీ కొందరితో కలిసి ఆక్రమించాడు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం కార్యాలయాల చుట్టూ తిరిగినా న్యాయం జరగ లేదని బాధిత కుటుంబం ఆరోపించింది. బండి కుమారస్వామి రెవిన్యూ అధికారులను తప్పుదారి పట్టించి రికార్డులోకి వచ్చారనీ తెలిపారు. తదనంతరం హనుమకొండకు చెందిన పులి రజనీకాంత్ అనే వ్యక్తికు అమ్మగా అయన అక్రమ నిర్మాణం చేసున్నట్లు ఆవేదన చెందారు. గత కొన్ని సంవత్సరాలుగా స్థానిక మండల కార్యాలయం, పోలీస్ స్టేషన్, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరగడమే సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ స్థలం తమకు దక్కాదేమోనని మనస్థాపంతో సోమవారం ఆత్మహత్య యత్నంకు పాల్పడి ఆదివారం మృతి చెందినట్లు సన్నిహితులు తెలిపారు. దళితుని భూమిని కబ్జా చేసిన భూకబ్జా దారులపై పిడి యాక్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.




## శబ్దకాలుష్యం చట్టరీత్య నేరం

### వాహనాలకు అదనపు సైలెన్సర్లను అమర్చ కూడదు

### హన్మకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్‌సీతారెడ్డి

*వరంగల్ క్రైం జూన్ 15 ప్రభాతవార్త*



ద్విచక్ర వాహనాలకు అదనపు సైలెన్సర్లను అమర్చి శబ్దకాలుష్యంకు పాల్పడితే చట్టరీత్య నేరమని హన్మకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్‌సీతారెడ్డి హెచ్చరించారు. బైక్ లకు అదనపు సైలెన్సర్లను అమర్చి పట్టీబడిన వాహనాదరులకు ఆదివారం ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హన ధ్వని కాలుష్యం నానాటికీ మితిమీరుతున్నది. ప్రత్యేకించి 'బుల్లెట్' బైక్ పునరాగమనం తర్వాత ఈ సమస్య వికృతరూపం దాల్చింది. అందరూ గాఢనిద్రలో ఉండే అర్ధరాత్రి సమయంలో ప్రశాంతతను భగ్నం చేస్తూ బైకులు వీరవిహారం చేస్తున్నాయి. ఆ బైకులతో వచ్చే ఒరిజినల్ సైలెన్సర్లను తీసివేసి, విపరీత శబ్దాలు చేసే ప్రత్యేక సైలెన్సర్లు బిగించే కార్ఖానాలు అనేకచోట్ల వెలిశాయి. వాహన ధ్వని కాలుష్య సెక్షన్ 190(2), 1988 మోటారు వాహనాల చట్టం ప్రకారం బైకులతో వచ్చే సైలెన్సర్లను, హారన్లను మార్చడం నిషేధం. ధ్వని కాలుష్యాన్ని పరిమితుల్లో ఉంచడానికి అవసరమైన ఇతర నిబంధనలు ఆ చట్టంలో ఉన్నాయి. పసిపిల్లలు, వృద్ధులు, రోగులు, ఇతర ప్రజానీకం కూడా ఈ బైకుల ధ్వని కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విపరీతమైన మానసిక వత్తిళ్ళతో నిండిన నగర జీవనం, బైకువీరుల ఆగడాలతో మరింత జటిలమవుతున్నది. ఈ సమస్యపై దృష్టి పెట్టి, ప్రజలందరూ ధ్వని కాలుష్య నియంత్రణకు సహకరించాలని హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ వారి విజ్ఞప్తి చేశారు.

## నేడే రైతు భరోసా విడుదల కార్యక్రమం

*భీమదేవరపల్లి జూన్ 15 ప్రభాతవార్త:*

రైతు భరోసా పథకం నిధుల విడుదల ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం రైతు వేదికల్లో ఏర్పాటు చేసినట్టు మండల వ్యవసాయ అధికారి పద్మ తెలిపారు. ఆదివారం రోజున మండల వ్యవసాయ అధికారి ప్రెస్ నోట్ ద్వారా తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుల పెట్టుబడి సాయ పథకం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధుల విడుదల చేసే కార్యక్రమం సోమవారం రోజు సాయంత్రం మూడు గంటలకు ముల్కనూర్, గట్లనర్సింగాపూర్, కొత్త పల్లి గ్రామాల్లోని రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసార కార్యక్రమానికి రైతులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు.

## విజయవాడ క్యాంప్ కార్యాలయంలో కమలబాయి

*ప్రభాత వార్త ఏల్కతుర్తి*



మండలంలోని సూరారం గ్రామానికి చెందిన గుగులోత్ కమల భాయ్ గత 20 ఏళ్ల నుండి ప్రజాసేవకై మహిళా విభాగంలో ఒక మహోన్నతమైన వింగును ఏర్పాటు చేసి వారి యొక్క సీనియర్లను ఆదేశించి ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ఐకిపి ద్వారా మహిళా వింగ్ రాష్ట్ర చైర్మన్ గా ఎన్నికగా శుక్రవారం రోజున విజయవాడలోని మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై అక్కడ మహిళా శక్తిని ఏకతాటిగా నడిపించి కౌన్సిల్ సమావేశానికి హాజరై మండల కేంద్రంలో ఆదివారం రోజున విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ విజయవాడ వరంగల్ కరీంనగర్ జిల్లాలో మహిళా కౌన్సిల్ సమావేశానికి హాజరై మహిళా శక్తి గురించి ప్రస్తావించినట్లు ఈ సందర్భంగా తెలిపారు అదేవిధంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు కుటుంబ తరహా లాంటి వి పలు అంశాలపై చర్చించినట్లు ఈ సందర్భంగా వారు అన్నారు.

## మోడీ పథకాలను విస్తృత ప్రచారం చేయాలి

రాజపేట, జూన్ 15 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం మోడీ అందిస్తున్న పథకాలను గ్రామ గ్రామాన విస్తృతంగా ప్రచారం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి బిజెపి కార్యకర్తపై ఉందని బిజెపి రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య అన్నారు. ఆదివారం వికసిత్ భారత్ కార్యక్రమం రాజపేట మాజీ ఎంపీటీసీ మండల కన్వీనర్ దాచేపల్లి రాజు అధ్యక్షతన రాజపేటలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా బొట్టు అబ్బయ్య మాట్లాడుతూ దేశ క్షేమం కోసం, ప్రజల సంతోషం కోసం మోడీ అందిస్తున్న పథకాలు నిర్ణయాలను ఇతర దేశాల వారు కూడా అభినందిస్తున్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ వార్డ్ సభ్యులు చింతం వేణు బొట్టు అబ్బయ్యను శాలువాతో సత్కరించారు. రాజపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మేకల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి మెండు భగవాన్ రెడ్డి లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాజపేట పట్టణ మండల నాయకులు, కార్యకర్తలు, జిల్లా, రాష్ట్ర నాయకులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం అధ్యక్షులు, శక్తి కేంద్ర ప్రభారీలు, ప్రతినిధులు మోర్చా అధ్యక్షులు పాల్గొన్నారు. రాజపేట మండలం బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి వందన సమర్పణ చేసి నూతనంగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నిండు భగవాన్ రెడ్డిని సత్కరించారు.

## టిఆర్ఎస్ పార్టీ రాస్తారోకో

రాజాపేట, జూన్ 15 ప్రభాతవార్త

రాజాపేట మండల కేంద్రంలో ఆదివారం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య అక్రమ అరెస్టును నిరసిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేద బడుగు బలహీన వర్గాలపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని, అభివృద్ధి పై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. అతి తక్కువ కాలంలో ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్న ఏకైక ఎమ్మెల్యేగా బీర్ల ఐలయ్య చరిత్రలో నిలిచిపోతాడని తెలిపారు. ఎమ్మెల్యే ఇంట్లో పని చేసే గంధ మల్ల రవి ఆత్మహత్య పై ఆలేరు ప్రజలకు నా అనుమానాలు నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు.రాజపేట పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెడిద వీరేష్, టిఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, మండల పార్టీ యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, జలసాధన సమితి మండల కన్వీనర్ ఎర్రగోకుల అధ్యక్షులు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాళ్ల ఉపేందర్, ప్రజా ప్రతినిధుల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు గోపి కర్ణాకర్ రెడ్డి, జిల్లా మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, నాగిర్తి జనార్ధన్ రెడ్డి, గజ్జల రాజు, మోత్కుపల్లి బాలకృష్ణ, ఎమ్మ భాస్కర్, బొడ్డు భాస్కర్, వరిమల్ల బాలకృష్ణ, పిట్టల వెంకట్, గోరంట్ల సాయి, ఎర్రగుంట కిషన్, దేవలా నాయక్, ఉల్లి రమేష్, ఆకుల శ్రీశైలం, ఎర్రగుంట కిషన్ తదితరులు పాల్గొన్నారు. ఎస్సై అనిల్ కుమార్ పోలీసుల రంగప్రవేశంతో రాస్తారోకో విరమించారు. కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పై వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## గుర్తుతెలియని మగశవం.. అనుమానాస్పద స్థితిలో లభ్యం

జనగామ రూరల్, జూన్ 15 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలో ఓ గుర్తుతెలియని మగ శవం అనుమానాస్పద



స్థితిలో లభ్యమైనట్లు జనగామ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... జనగామ వాండ్లం యశ్వంతాపూర్ వాగు అటువైపుగా గొర్రెలు కాస్తున్నటువంటి గొర్రెల కాపరికి ఒక మగవ్యక్తి మృతదేహం కుళ్ళిన స్థితిలో కనిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. సంఘటన స్థలానికి జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి సిబ్బందితో చేరుకుని పరిశీలించగా మగశవం సుమారు యాభై నుంచి అరవై సంవత్సరాల వయసు కలవాడిగా, ఒంటిపై ఎలాంటి వస్త్రాలు లేవని, కుడిచేతికి తాడుకట్టుకొని ఉన్నట్లు, పచ్చరంగు మొలతాడు కలదని, ఎర్రటి రంగు డ్రాయర్, డిఐబిఏఎన్ వికెసీ బ్రాండ్‌నల్లటి రంగు 9సైజ్ కల చెప్పులు ఉన్నాయని తెలిపారు. పై ఆధారాలతో గుర్తుతెలిని మృతదేహానికి సంబంధించి ఎలాంటి వివరాలు లభించినా వెంటనే జనగామ ఎస్‌హెచ్‌ఓ 87126 85202, ఎస్ఐ- 87126 85260, సీఐ- 87126 85032 నంబర్లకు సమాచారం అందించాలని తెలియచేశారు.

## ఆర్యవైశ్య సేవా స్ఫూర్తి సమస్త లోకానికి ఆదర్శం



కోదాడ, జూన్ 15, ప్రభాతవార్త:

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో అగ్ర స్థానంలో నిలవాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం అన్నారు. ఆదివారం స్థానిక గుడు గుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత 30 ఏళ్లుగా మంత్రి ఉత్తం తోపాటు తనకు ఆర్యవైశ్య సంఘాలతో విడదీయని అనుబంధం ఉందని ఆత్మీయ భావాన్ని వ్యక్తం చేశారు. తమ ఇంటి ఆడబిడ్డగా తనను ఆదరిస్తున్నారన్నారు. ఆర్యవైశ్య సేవ స్ఫూర్తి సమస్త లోకానికి ఆదర్శమని కొనియాడారు. ఆర్యవైశ్యుల సమస్యలన్నింటినీ



పరిష్కరిస్తానన్నారు. ఏ సమస్య ఉన్న తనను నేరుగా కలవవచ్చున్నారు. ఆర్యవైశ్య భవన నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. వాసవి మాత ఆశీర్వాదంతో అతి త్వరలో భవన నిర్మాణానికి పనులు ప్రారంభమవుతాయన్నారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్రంలోనే అత్యంత బలమైన సంఘం అన్నారు. సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం సామాజిక సేవ రంగంలో అగ్రస్థానంలో నిలిచి రాష్ట్రంలో పేరుగాంచాలని, నూతన కార్యవర్గానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా మహిళా విభాగం మరింత చైతన్యవంతంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా మహాసభ పక్షాన ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. రాష్ట్ర మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ కోదాడ వైశ్యులు రాజకీయ చైతన్యంలో అగ్రస్థానంలో ఉంటారని కొనియాడారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం ద్వారా పేద ఆర్యవైశ్యులకు ఆర్థిక సహకారం అందిస్తానన్నారు.



ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. అనంతరం నూతన అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సోమనర్సయ్య, కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ తో పాటు కార్య వర్గానికి రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, మహిళా విభాగంలో ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలుగా గరినె ఉమామహేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా విజయలక్ష్మి, కోశాధికారిగా వెంకటలక్ష్మి తోపాటు కార్యవర్గాన్ని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉప్పల శారద, జిల్లా రాజకీయ విభాగ చైర్మన్ కక్కిరేని శ్రీనివాస్ మీడియా విభాగ చైర్మన్ వంగవీటి శ్రీనివాసరావు ఎన్నారై విభాగం చైర్మన్ ఇరుకుల చెన్నకేశవరావు వర్కింగ్ ప్రెసిడెంట్ ఒరుగంటి నాగేశ్వరరావు లచే ఇరుకుల్ల రామకృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జిల్లా యువజన సంఘం అధ్యక్షులుగా బొమ్మిడి అశోక్, ప్రధాన కార్యదర్శిగా చల్ల అశోక్, కోశాధికారిగా స్వామి గణేష్ , ఉపాధ్యక్షులుగా డాక్టర్ భరత్ చంద్ర, ఇమ్మడి అనంత చక్రవర్తి, భరత్ ,సాయి, ప్రవీణ్ లచే రాష్ట్ర ఉపాధ్యక్షులు ఊరే లక్ష్మణ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ముఖ్య అతిథులను, నూతన కార్యవర్గ సభ్యులను, ఆర్యవైశ్య పెద్దలను ఘనంగా సన్మానించారు. కాగా జిల్లా ప్రమాణ స్వీకార మహోత్సవానికి జిల్లా వ్యాప్తంగా ఆర్యవైశ్యులు తరలివచ్చారు. సభా ప్రాంగణం ఆర్యవైశ్య సోదరులతో మహిళలతో సందడిగా మారింది. జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షుడు మా శెట్టి అనంత రాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, సంఘ నాయకులు అవోపా బాధ్యులు వాసవి క్లబ్ బాధ్యులు , వివిధ మండలాల, గ్రామాల

## జనగామ వార్త



## విద్యార్థినుల ఆత్మరక్షణకు కరాటే ఎంతోముఖ్యం



తరిగొప్పుల, జూన్ 15 ప్రభాతవార్త :

విద్యార్థినుల ఆత్మస్థైర్యానికి ఆత్మరక్షణకు కరాటే ఎంతో దోహదపడుతుందని ఎస్సై జి. శ్రీదేవి అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో జిల్లా కరాటే మాస్టర్ కొయ్యడరవి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన యంగ్ ఇండియా తెలంగాణ కరాటే బెల్ట్ టెస్ట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై పాల్గొని మాట్లాడుతూ బాలికలకు చదువుతో పాటు ఆత్మ రక్షణకు కరాటే లాంటి సెల్ఫ్ డిఫెన్స్ ఎంతో అవసరమని భావించి ప్రభుత్వం ఉచిత కరాటే శిక్షణ తరగతులు ఇప్పించిందన్నారు. కరాటే నేర్చుకున్న బాలికలలో మనో ధైర్యం పెరుగుతుందని పేర్కొన్నారు. ఎలాంటి అఘాయిత్య ఘటనలు ఎదురైనా బాలికలు తమని తాము రక్షించుకునేలా తీర్చి దిద్దిన శిక్షకులు యాటల్లి విక్రాంత్, బాబులను ఈ సందర్భంగా అభినందించారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



నర్మెట, జూన్ 15 ప్రభాతవార్త :

నర్మెట మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1997–98లో 10వ తరగతి పూర్తిచేసిన విద్యార్థులు మండలకేంద్రంలోని కేఎస్ఆర్ గార్డెన్లో ఆత్మీయ సమ్మేళన నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అలనాటి గురువులను సన్మానించుకొని ఆశీర్వచనాలు పొందారు. పాఠశాల రోజులను గుర్తు చేసుకుంటూ తన్మయత్వానికి లోనయ్యారు. అనంతరం సాగిన ఈ 28ఏళ్ల జీవితంలో ఎవరెవరు ఏ విధంగా స్థిరపడినారో ఒకరికొకరు తెలుపుకొని ఆనందాలను పంచుకున్నారు. అనంతరం గురువులు రంగరాజు సుదర్శన్ రావు పాతూరు మల్లారెడ్డి మల్లాడి ఉపేందర్‌రెడ్డి శంకర్ రెడ్డి రాజనర్సింహారెడ్డి రామచంద్రంలను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొనంది కాశీవిశ్వనాథ శర్మ, జేతరుద్దీన్, గోపగోని బాలరాజు, గద్దం సంతోష్, శ్రీను, ఉప్పుగళ్ల పవన్, బైరోజు ఉపేందరు, బానోతు రఘు, కొట్టే మహేందర్, ఏదునూరి శ్రీను, సాంబయ్య, యాదగిరి, చిట్టి రెడ్డి తిరుపతిరెడ్డి, మంజుల, అనురాధ, భాగ్యలక్ష్మీ, శ్రీలత, మాధవి, హరిగోపాల్, విజయరాజు, హరిసింగ్, ప్రజ్ఞాపురం యాదగిరి, శీను తదితరులు పాల్గొన్నారు.

## పల్లా త్వరగా కోలుకోవాలని పూజలు

నర్మెట, జూన్ 15 ప్రభాతవార్త :



హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని దివ్యంగుల ఫోరం జిల్లా అధ్యక్షుడు వంతుల ప్రభాకర్‌రావు కోరారు. ఈ సందర్భంగా దివ్యాంగులతో కలిసి మచ్చుపాడు దుర్గమ్మ దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి ముడుపులు కట్టారు. కార్యక్రమంలో ఫోరం మండలాధ్యక్షుడు మోడెం రాజు, గ్రామశాఖ అధ్యక్షుడు కాస్ కనకయ్య, రాయారపు బాలరాజు, శివరాత్రి రవి, ప్రజ్ఞాపురం లింగయ్య, సదయ్య, వినోద్, నరసయ్య తదితరులు ఉన్నారు.

# ఆపరేషన్ కగార్‌ని నిలిపివేయాలి

*నర్సంపేట, జూన్ 15, ప్రభాతవార్త*

ఆపరేషన్ కగారిని నిలిపివేసి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని సిపిఐ రాష్ట్ర నాయకులు పంజాల రమేష్, సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ప్రజాఫ్రంట్ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జనగాం కుమారస్వామి, ఎంసిపిఐయు మండల కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి సిపిఎం నగర నాయకులు బాలకృష్ణలు అన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో సిపిఐ, సిపిఐఎంఎల్, న్యూడెమాక్రసీ, తెలంగాణ ప్రజాఫ్రంట్, ఎంసిపిఐయు ఆధ్వర్యంలో శాంతి చర్చల పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ మధ్య భారతదేశంలో దండకారణ్య ప్రాంతంలో స్థానిక సాయుధ పోలిసులతో పాటు కేంద్ర పార మిటిటరీ సాహిదాబ్బాలగాలతో క్యాంపులు పెట్టి నిరంతరం కూమింగ్ ఆపరేషన్లతో యుద్ద వాతావరణాన్ని తలపిస్తున్నారని ఇటీవల కర్రెగుట్టల ప్రాంతాన్ని వేలాది మంది సాహిదబ్బాలగలు చుట్టుముట్టి 31 మందిని మట్టు పెట్టినట్లుగా ప్రకటించడానికి బట్టి చూస్తే ఈ దేశంలో ప్రజాస్వామ్య పాలన ఎప్పుడో అంతమైపోయిందని దుయ్యబట్టారు. మనువాద రాజ్యం రాజ్యమేలుతుందని దుయ్యబట్టారు. ఈ నెల 17న హైదరాబాద్‌లో జరిగే మహాధర్నా కార్యక్రమంలో వేలాదిగా ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అక్కపెల్లి రమేష్, గుంపెల్లి మునీశ్వర్‌సాగర్, సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ డివిజన్ నాయకులు గట్టి కృష్ణ, జక్కుల తిరుపతి, పూలక్క, గొర్రె ప్రదీప్, అజయ్, ఐఎఫ్టియు నాయకులు గుండు స్వామి, కొలిపాక సుధాకర్, కుమారస్వామి, సిపిఐ నాయకులు రమేష్, ఎంసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## వయో వృద్దుల సంక్షేమానికి సహకరించాలి

*చెన్నారావుపేట, జూన్ 15, ప్రభాతవార్త*




వయో వృద్దుల సంక్షేమానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్ఐ రాజేష్‌రెడ్డి అన్నారు. ప్రపంచ సీనియర్ సిటిజన్ వేదింపుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం చెన్నారావుపేటలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఊపి ర్యాలిని ప్రారంభించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వృద్దాప్యంలోకి రావాల్సిందే అన్నారు. దీంతో ఆ వయసులో వారిని చులకనగా చేయకుండా ఆదరించాలన్నారు. చెన్నారావుపేటలో వయోవృద్దులు, పలు కార్యక్రమాలు చేపట్టడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు ఈగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య, కోశాధికారి వరంగంటి కుమారస్వామి, జున్నుతుల రాంరెడ్డి, తాళ్లపెల్లి కొమ్మాలు, గట్ల కృష్ణ, సాంబయ్య, పత్తి అనంతరెడ్డి, నర్సింహరాములు, సిద్ద కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలను ఆదుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమే

*చెన్నారావుపేట, జూన్ 15, ప్రభాతవార్త*

పేద ప్రజలను ఆదుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమేనాని ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. మండలంలోని అక్కల్‌చెడతో పాటు పలు గ్రామాల్లో ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరి పత్రాలతో పాటు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడే హామిలు నెరవేరుస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేసిన ఘతన కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. గత ప్రభుత్వాలు పేదలను పట్టించుకోలేదన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక చొరవతో రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు అమలవుతాయన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షులు పులుచేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, మాజీ ఉపసర్పంచ్ బానోతు వీరన్న నాయక్, బోనగిరి సారయ్య, బాదావత్ వీరు, ముత్యం భద్రయ్య, ఆకుల అశోక్, ఇస్లావత్ స్వామి, ఈర్ల శ్రీను, భూక్య రవి, చందర్, బాలాజి, రామ్‌సింగ్, శివ, కాయాజ్ తదితరులు పాల్గొన్నారు.



## పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం

*నర్సంపేట, జూన్ 15, ప్రభాతవార్త*




పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి అన్నారు. నర్సంపేట మున్సిపాలిటిలో విలీన గ్రామాల వార్డుల విభజన అస్తవ్యస్తంగా ఉందని ఎంసిపిఐ(యు) నాయకత్వం నర్సంపేట మున్సిపల్ అధికారులను వివరణ కోరింది. దీనిపై స్పందించిన మున్సిపల్ అధికారులు మాదన్నపేట, నాగుర్లపల్లి, పర్శనాయక్‌తండా, ముగ్ధుంపురం, రాజపల్లె, రాములునాయక్‌తండా గ్రామాలను ఒక్కో వార్డు గానే ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎంసిపిఐ(యు) పోరాటాల ఫలితంగానే విజయం సాధించామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని ప్రజలు తమ హక్కుల సాధన కోసం సమరశీల ఉద్యమాలకు సన్నద్దం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు ఎండి మాషుక్, ఏఐఎఫ్‌డిఎస్ విద్యార్థి సంఘం డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్దులపై వేదింపులను నియంత్రించాలి

*నర్సంపేట, జూన్ 15, ప్రభాతవార్త*




వయో వృద్దులపై వేదింపులు నియంత్రించాలని పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఆదివారం ప్రపంచ వృద్దుల వేదింపుల నివారణ దినోత్సవంను పురస్కరించుకొని నల్ల మనోహర్‌రెడ్డి సారథ్యంలో నర్సంపేటలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మండవ వెంకటేశ్వరరావు, విశ్రాంత ఉద్యోగు సంఘం బాద్యులు కోడం ఈశ్వరమూర్తి, గండి లింగయ్యగౌడ్, అంబటి సత్యనారాయణ, రాజులు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ వృద్దుల వేదింపుల అవగాహన దినోత్సవం 2006లో ఏర్పరచగా 2011లో ఐక్య రాజ్యసమితి ద్వారా ఇంటర్ నేషనల్ నెట్ వర్క్ ఫర్ ది ప్రిఫరెన్స్ ఆఫ్ ఎల్డర్ అబ్యూజ్ ద్వారా గుర్తించబడిందన్నారు. ఈ సంస్థ ద్వారా వృద్దులకు కలిగే ఏవైనా ఇబ్బందులను మానవ హక్కుల ఉల్లంగనగా పేర్కొనవచ్చున్నారు. ఒంటేరు మల్లయ్య, వడ్ల కొండ సాంబయ్య, కోదాటి వీరస్వామి, రామగోని సుధాకర్, భూపాల్‌రెడ్డి, పుల్లూరి స్వామి, బొట్ల కేదారి, దార్ల సారయ్య, సత్యనారాయణ, కృష్ణమూర్తి, ఆర్టీసి సోదరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్టు

*నెక్కొండ, జూన్ 15, ప్రభాతవార్త*



పేకాట రాయుళ్లు అరెస్టు అయిన సంఘటన మండలంలోని చంద్రుగొండ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి గ్రామానికి చెందిన బక్కి యాదగిరి, ఎగ్గిడి నాగరాజు, బక్కి సురేష్, బక్కి శివకృష్ణ, బక్కి కుమారస్వామిలు పేకాట ఆడుతుండగా పట్టుకుఒని వీరి వద్ద నుండి 2070 నగదు, నాలుగు మొబైల్ ఫోన్లు సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందని ఎస్ఐ మహేందర్ తెలిపారు.

## 59వ పూర్వపు విద్యార్థుల మహోత్సవ సంబరాలు

*నర్సంపేట, జూన్ 15, ప్రభాతవార్త*



పట్టణంలోని ఎంఏఆర్ ఫంక్షన్‌హాల్‌లో పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల 1966-71 సంవత్సరంలో పూర్వ విద్యార్థులచే గురువలకు పూర్వపు విద్యా బోధన గుర్తు చేసుకుంటూ ఆనంద మహోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కూచన భద్రయ్య, కుసుమ భద్రయ్య, పూర్వ విద్యార్థులచే ఘనంగా సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, గోపు జైపాల్‌రెడ్డి బండి యాదగిరి, నాడెం సాంబయ్య, ఎండి. జమిల్, దోమకుంట్ల ప్రకాష్, కందుకూరి సాంబయ్య, నాగేశ్వరచారి, గోక రామస్వామి, అంబటి రాజాలు, కూచన జనార్ధన్, రెహమాన్, కొమురయ్య, సంజీవరెడ్డి, మోతి రంగారెడ్డి, బ్రాహ్మచారి, తదితర పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు రైతుల ఖాతాలో నిధులు విడుదల

*నల్లబెల్లి, జూన్ 15, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం నేడు వర్షాకాలం సీజన్‌లో భాగంగా రైతు భరోసా నిధులను రైతుల ఖాతాలో జమ చేయనున్నట్లు మండల వ్యవసాయాధికారి డి.రజిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం 3గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా 3వ దఫ 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసందానం వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంతో పాటు వానాకాలం 2025 రైతు భరోసా నిధులవ ఇడుదల రైతు ఖాతాలో జమ చేసే కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి వీడియో కాన్ఫరెన్స్ వినడానికి రైతులు ఆయా రైతు వేదికలకు చేరుకొని విజయవంతం చేయాలన్నారు.

# కమ్యూనిస్టులను లేకుండా చేసేందుకే కగార్ ఆపరేషన్

**పేదల పక్షాన పోరాడేది**

**కమ్యూనిస్టులే**

**సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి**

**తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

**ఘనంగా సిపిఐ భూపాలపల్లి**

**పట్టణ 18 వ మహాసభలు**

*భూపాలపల్లి, జూన్ 15, ప్రభాతవార్త*





దేశంలో కమ్యూనిస్టులను లేకుండా చేసేందుకే కేంద్ర ప్రభుత్వం కగార్ ఆపరేషన్ చేపట్టిందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సిపిఐ భూపాలపల్లి పట్టణ మహాసభ ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాసభ ప్రాంగణంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం సుభాష్ కాలనీలోని సింగరేణి ఫంక్షన్ హాల్ లో జరిగిన మహాసభకు సిపిఐ పట్టణ కార్యదర్శి సొతుకు ప్రవీణ్ అద్యక్షత వహించగా రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మావోయిస్టుల ఏరివేత పేరుతో కేంద్రం ఎంతో మందిని పాశవికంగా హత్య చేస్తున్నదని అన్నారు. కార్పొరేట్ శక్తులకు దేశంలోని సహజ వనరులను కట్టబెట్టేందుకు, అడవులను వారికి అప్పగించేందుకు మావోయిస్టులను లేకుండా చేసేందుకే ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఒకవైపున మావోయిస్టులు తాము చర్చలకు సిద్ధం అని ప్రకటించినా, లొంగిపోతున్నా వారిని చంపడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా 2026 మార్చి నాటికి మావోయిస్టులను దేశంలో లేకుండా చేస్తామని చెప్పడం ఫ్యూడల్, ఫాసిజం, హంతకుల మనస్తత్వానికి నిదర్శనం అని అన్నారు. తక్షణమే ఆపరేషన్ కగార్ నిలిపివేసి మావోయిస్టులతో చర్చలకు జరపాలని తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మరోవైపు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని, సింగరేణి సంస్థలను ప్రైవేటు పరం చేసి నిర్వీర్యం చేయడం కోసం కేంద్రం కుట్ర చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను వారికి దారాధత్తం చేస్తున్నదని విమర్శించారు. కార్పొరేట్ శక్తులైన అంబానీ, ఆదానీలకు వంతపాడుతూ పేదల సంక్షేమాన్ని విస్మరించారని అన్నారు. కార్పొరేట్ శక్తులకు వేలకోట్ల రూపాయల రాయితీ కల్పించి పేదల పై మాత్రం పెనుభారాలు మోపుతున్నారని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతిలో ప్రధాని మోడీ పావుగా మారాడాని, అమెరికాలో మన విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నా మోడీ మాట్లాడడం లేదని అన్నారు. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించిందని ప్రజలు మళ్లీ కాంగ్రెస్ అధికారం ఇచ్చారని అన్నారు. కాళేశ్వరం పేరుతో లక్ష కోట్ల ప్రజాధనాన్ని వృధా చేశారని, కాళేశ్వరం వల్ల ఉమ్మడి వరంగల్ భూపాలపల్లి జిల్లాలకు ఒక్క ఎకరానికి నీరు అందలేదని అన్నారు. ఎప్పటికైనా ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనని, భవిష్యత్తులో ప్రజల పక్షాన మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. !!!

**భూపాలపల్లి మున్సిపాలిటీపై ఎర్రజెండా ఎగరేద్దాం**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భూపాలపల్లి మున్సిపాలిటీ పై ఎర్రజెండాను ఎగరవేద్దామని సిపిఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. చట్టసభలలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం ఉంటేనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగు తుందని అన్నారు. నూతన కమిటీ నిర్ణయాలను అమలు చేసే దిశగా పనిచే యాలని కోరారు. ఈ సందర్భంగా భూపాలపల్లి పట్టణంలోని సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలని మహాసభలో తీర్మానించారు. మీరు చేయబోయే ప్రతి పోరాటం లో రాష్ట్ర, జిల్లా పార్టీ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ మహా సభల్లో సిపిఐ కౌన్సిల్ సభ్యులు గురుజపెల్లి సుధాకర్ రెడ్డి, జి శ్రీనివాస్, మాతంగి రామ్ చందర్, కొరిమి సుగుణ, మాజీ కౌన్సిలర్ నూకల భూలక్ష్మి ్మ చంద్రమోళి, ఆసిఫ్ పాషా, తాళ్ల పోషం నేరెళ్ల జోసెఫ్ తో పాటు 250 మంది డెలిగేట్స్ పాల్గొన్నారు.



---

# ఈనెల 17న భూపాలపల్లికి డిప్యూటీ సీఎం

*భూపాలపల్లి, జూన్ 15, ప్రభాతవార్త*

ఈనెల 17 మంగళవారం రోజున భూపాలపల్లి నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటించనున్నారని, పర్యటనను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. ఈరోజు ఆదివారం సాయంత్రం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మంగళవారం రోజున ఉదయం పది గంటలకు నియోజకవర్గంలోని కొత్తపల్లిగోరి మండలం చెన్నాపూర్ గ్రామ శివారులో రూ.200 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం మంజూరునగర్ 8 ఇంక్లైన్ రోడ్డులో చర్చి ఎదురుగా ఉన్నటువంటి మైదానంలో





మంజూరునగం ్(భూపాలపల్లి), ధర్మరావుపేట(గణపురం మండలం), నవాబుపేట(చిట్యాల మండలం) గ్రామాలల్లో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని జెన్కో లో సింగరేణి మరియు జెన్కో అధికారులతో వేరువేరుగా నిర్వహించే సమీక్షా సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. మొరంచపల్లి గ్రామం నుండి మంజూరునగర్ లోని సభావేదిక వరకు పెద్ద ఎత్తున ద్విచక్ర వాహనాల ర్యాలీ ఉంటుందని, ఈ ర్యాలీలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. !!!మంజూరునగర్ లోని సభాస్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే..ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం అనంతరం మంజూరునగర్ లోని సభా ప్రాంగాణాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సింగరేణి, జెన్కో, పోలీసు, ఇతర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

---





## మృత కుటుంబానికి ఆర్థిక సాయం

*భూపాలపల్లి, జూన్ 15, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని ఆదర్శ పద్మశాలి సహకార సంఘం సుభాష్ కాలనీ ఆధ్వర్యంలో మృతి చెందిన గుండు శంకరయ్య కుటుంబానికి ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. సహకార సంఘం అధ్యక్షులు కొండ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆదివారం మృత కుటుంబానికి పదివేల నగదును ప్రధాన కార్యదర్శి దుబాసి రాజయ్య, గౌరవాధ్యక్షులు గోరంటల విక్రమ్ సేన, ఉపాధ్యక్షులు చీకటి తిరుపతి తదితరులు అందజేశారు.

## ఐఎన్‌టియుసి బలోపేతంకు కృషి చేయాలి

*భూపాలపల్లి, జూన్ 15, ప్రభాతవార్త*


ఐఎన్ టి యు సి యూనియన్ కార్యాలయంలో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ యువజన విభాగం అధ్యక్షుడు అరుముల్ల రాజు ఆధ్వర్యంలో యూత్ వింగ్ జనరల్ బాడీ సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ఐ ఎన్ టి యు సి యూత్ వింగ్ జనరల్ బాడీ సమావేశనికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఏరియా ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బే తెల్లి మధుకర్ రెడ్డి , సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ రఘుపతి రెడ్డి, జనరల్ సెక్రటరీ పశునుటి రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ యువజన విభాగం అధ్యక్షుడు అరుముల్ల రాజు మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియా లో ఉన్న యువ కార్మికులను ఏకం చేసి వచ్చే యూనియన్ ఎన్నికలలో మళ్ళీ ఐ ఎన్ టి యు సి జండా ఎగురావేసే విధంగా యూత్ వింగ్ పనిచేస్తుంది అని అన్నారు. ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రటరీ పశునుటి రాజేందర్ మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలో యూనియన్ బలోపేతం కొరకు యూత్ వింగ్ కృషి చేయాలనీ పిలుపినిచ్చారు..సింగరేణి పరిరక్షణ కొరకు, సింగరేణి కార్మికుల భవిష్యత్తు కొరకు ఐఎన్టియుసి ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని అందులో భాగంగానే డిపెండెంట్ ఉద్యోగుల వయసును 35 నుండి 40 సంవత్సరాలకు పెంచడం హైదరాబాదులో సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం, కోటి యాభై లక్షల రూపాయల ప్రమాద బీమాను వర్తింపజేయడం, కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఇప్పించడం, కాంట్రాక్టు కార్మికులకు కూడా 40 లక్షల రూపాయల ప్రమాద బీమాను వర్తింపజేయడం, సొంతింటి కలను నెరవేర్చుడం పేర్క్స మీద ఇన్కమ్ టాక్స్ మాఫీ చేయడం ఐఎన్టియుసి ఒక బాధ్యతగా భావిస్తుందని ఈ కలను నిజం చేసే బాధ్యతను ఐఎన్టియుసి తీసుకుంటుందని అన్నారు. యూత్ వింగ్ కన్వీనర్ గా కుసుమ రామకృష్ణ, కో కన్వీనర్ లు గా రాజ్ కుమార్, సాయిప్రసాద్, క్రాంతి కుమార్,నాగరాజు, సంతోష్, మోహినొద్దీన్, తిరుపతి, రామ్ కుమార్ లు నియామకం అయ్యారు. ఈ కార్యక్రమంలో సింగరేణి బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ బ్రాంచ్ కార్యదర్శి నవీన్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ శనిగరపు శ్రీనివాస్, పిట్ సెక్రటరీ లు పొనగంటి కృష్ణ, గట్టు రాజు, చిరుత లక్ష్మీ ్మనారాయణ, కేటీకే 1ఇంక్లైన్ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ బి శ్రీనివాస్ , నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, సురుమిళ్ల శ్రీనివాస్, రాంచందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# రైతు వేధికలకు వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ల ఏర్పాటు

**-రైతులతో నేరుగా ముచ్చటించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్15,ప్రభాతవార్త:*



రైతు వేధికల్లో రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను ఏర్పాటు చేయనుంది. మహబూబాబాద్ జిల్లాలో 52రైతు వేధికలకు మూడు దశాల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు మంజూరు చేయబడ్డాయని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల తెలిపారు. మూడవ దశలో 36రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు(జూన్ 16) అట్టహాసంగా ప్రారంభించి మొత్తంగా 52వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ల ద్వారా రైతులతో నేరుగా ముచ్చటించనున్నట్లు తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో మహబూబాబాద్, మల్యాల, జంగిలిగొండ, కేసముద్రం, పెనుగొండ, ఉప్పరపల్లి, బయ్యారం, కొత్తపేట, రామచంద్రాపురం, గంగారం, కోమట్లగూడెం, మర్రిగూడెం, గార్ల, ముల్కనూరు, పోచారం, గూడూరు, బొద్దుగొండ, భూపతిపేట, కొత్తగూడ, పొగళ్లపల్లి, బత్తులపల్లి, నెల్లికుదురు, ఆలేరు, మునగలవీడు, ఇనుగుర్తి, చిన్నముప్పారం, మరిపెడ, గిరిపురం, చిల్లంచర్ల, ధర్మారం, తొర్రూరు, మాటేడు, నాంచారి మడూర్, డోర్నకల్, గొల్లచర్ల, చిలుకోడు, సీరోలు, మన్నెగూడెం, కాంపల్లి, తాళ్లసంకీస, కురవి, బలపాల, గుండ్రాతిమడుగు, దంతాలపల్లి, కుమ్మరికుంట్ల, పెద్దముప్పారం, ఉగ్గంపల్లి, జయ్యారం, పెద్దవంగర, ఔతాపురం, చిట్యాల, నర్సింహులపేట, పెద్దనాగారం, కౌసల్యదేవిపల్లి లకు చెందిన రైతు వేదికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులతో ముచ్చటించనున్న నేపథ్యంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల కోరారు.

## మహబూబాబాద్ వార్త

# సమసమాజ స్థాపనకై కృషిచేసిన మహనీయులు శ్రీశ్రీ

*మహబూబాబాద్ టౌన్,జూన్15,ప్రభాతవార్త:*



సమసమాజ స్థాపనకై ఆహర్నిశలు కృషిచేసిన మహనీయులు శ్రీశ్రీ అని శుభోదయం, సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు సంకెపల్లి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం శ్రీశ్రీ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక బ్యాంక్ కాలనీలో సంస్థ కార్యాలయంలో శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాహిత్యం ద్వారా శ్రీశ్రీ చేసిన సేవలు చారిత్రాత్మకమైనవని అన్నారు. శ్రీశ్రీ రచించిన మహాప్రస్థానం, మరో ప్రస్థానం కవితా సంపుటికలు చారిత్రాత్మకమైనవని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లక్ష్మి కాంతారావు, ఉపాధ్యక్షులు నీలం వెంకటేశ్వర్లు, సంకెపల్లి కీర్తనరెడ్డి, యువ రచయితలు వాసవి, అశ్విని, పూజిత, సాహితి, నవ్య, శ్రావణి, ప్రియాంక, శిరీషలు పాల్గొన్నారు.

# ముగిసిన జిల్లాస్థాయి బాడ్మింటన్ క్రీడలు

*మహబూబాబాద్ టౌన్,జూన్15,ప్రభాతవార్త:*



మహబూబాబాద్‌లోని గిరిజన భవన్‌లో జరిగిన జిల్లాస్థాయి బాడ్మింటన్ ఎంపిక క్రీడలు ఆదివారం ముగిశాయి. బాడ్మింటన్ క్రీడల్లో గెలుపొందిన వారికి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జితెందర్‌రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జితేందర్‌రెడ్డి, డాక్టర్ కొమ్ము రాజేందర్‌లు మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి దాదాపు 75జట్లు పాల్గొనడం జరిగిందని, క్రీడాకారులందరికి ఉచిత భోజన సౌకర్యం కల్పించామన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పాల్గొన్న క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాదించారన్నారు. విజేతలైన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో పాల్గొని మహబూబాబాద్ జిల్లాకు పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. వారి వెంట అసోసియేషన్ బాధ్యులు రావుల మురళి, ఆర్.సాంబమూర్తి, కొప్పుల శంకర్‌లు పాల్గని బహుమతులు ప్రధానం చేశారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్15,ప్రభాతవార్త:*

గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత, హక్కుల పరిరక్షణకై నిరంతరం పోరాడుతున్న తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 5వ మహాసభలు ఆగస్టు 30,31తేదీల్లో మహబూబాబాద్‌లో గార్ల మండలకేంద్రంలో జరుగనున్నట్లు యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పాలడుగు భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్యలు తెలిపారు. ఆదివారం స్థానిక జగన్నాధం భవన్‌లో పాండు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఈ నెల 27న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం రాష్ట్ర మహాసభల జయప్రదానికి ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వంగూరి రాములు, సుధాకర్, ఆకుల రాజు, కుమ్మరికుంట్ల నాగన్న, సమ్మెట రాజమౌళి, పోతుగంటి మల్లయ్య, వల్లాల వెంకన్న, జల్లే జయరాజు, బాబుగౌడ్, యూనియన్ జిల్లా నాయకులు మోయినుద్దిన్, సుధాకర్, లతీఫ్, ఎల్లయ్య, సురేష్, అశోక్, మల్సూర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# బొంతు రామ్మోహన్‌ను కలసిన ఎల్ది మల్లయ్య

*మహబూబాబాద్ టౌన్,జూన్15,ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇటీవల బొంతు రామ్మోహన్‌ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ప్రకటించిన నేపథ్యంలో ఆదివా రం మహబూబాబాద్ మాజీ వైస్ ఎంపిపి ఎల్ది మల్లయ్య మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన వెంట ఎం.డి షంషుద్దిన్, శీలం రాకేష్, రణబోతు ప్రశాంత్‌రెడ్డిలు ఉన్నారు.

# సామాజిక న్యాయం కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యం

*బయ్యారం,జూన్15,ప్రభాతవార్త:*

సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జగ్గుతండా మాజీ ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో సామాజిక న్యాయం పాటిస్తూ మంత్రివర్గ విస్తరణ చేసినందుకు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో దళిత వర్గానికి చెందిన వారికి నలుగురికి, బిసి వర్గానికి చెందిన ముగ్గురికి మంత్రి పదవులు కట్టబెట్టడం సంతోషించదగ్గ విషయం అన్నారు. మంత్రివర్గ విస్తరణతో సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రుజువైందని అన్నారు.

# ప్రభుత్వ నిబందనల మేరకే మెడికల్ షాపుల కొనసాగింపు

*మరిపెడ,జూన్15,ప్రభాతవార్త:*



మరిపెడ బంగ్లా పరిధిలోని ఔషధ దుకాణాలన్నీ నియమబద్ధంగా, నిబందనలకు లోబడే నడుస్తున్నాయని మరిపెడ మెడికల్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం స్థానిక రామాలయంలో జరిగిన సమావేశంలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టం కళ్లు గప్పి ఏ వ్యాపారం సాగదు అన్నట్లుగా మరిపెడలో లైసెన్స్ లేని దుకాణాలు ఏవీ లేవని తెలిపారు. ప్రతి షాపు అర్హత కలిగిన ఫార్మసిస్ట్, భాగస్వామి యజమాని పర్యవేక్షణలో కొనసాగుతుందని వెల్లడించారు. దుకాణాల్లో ఎటువంటి నిషేధిత ఔషదాల విక్రయాలు జరుగడం లేదని, అలాగే ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎవరికి మందులు ఇవ్వడం లేదని తెలిపారు. గత సంవత్సర కాలంలో మరిపెడ మండలంలో పదుల సంఖ్యలో ఔషద తనిఖీ అధికారులు నోటీసులు జారీ చేశారన్నారు. గత 15రోజుల కిందట మరిపెడలో ఐదు దుకాణాలను తనిఖీ చేసి అన్ని దుకాణాలకు లైసెన్స్‌లు ఉన్నాయని డ్రగ్ కంట్రోల్ నిబందనల ప్రకారమే ఔషదాలు విక్రయిస్తున్నారని నిర్ధారించారని తెలిపారు. ఈ సమావేశంలో మరిపెడ మెడికల్ అసోసియేషన్ సభ్యులు పెర్కొన్నారు.

# నకిలీ విత్తనాలు కొని రైతులు మోసపోవద్దు

**-ఫెర్టిలైజర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి**

*బయ్యారం,జూన్15,ప్రభాతవార్త:*



వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతులు వ్యవసాయ శాఖ లైసెన్స్‌లు పొందిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని ఫెర్టిలైజర్ అసోసియేషన్ బయ్యారం మండల అధ్యక్షుడు సూరం సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ట్యాగ్ ఉన్న బస్తాలను ఎంపిక చేసుకోవాలని, విత్తనం బస్తాపై, ప్యాకెట్‌లపై గడువుతేదీ, రకం పేరు, లాట్ నెంబర్లు చూసుకోవాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన రశీదును తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. విత్తన కొనుగోళ్లలో రైతులు అప్రమత్తంగా ఉండాలని డీలర్లు చెప్పే ఆఫర్లు, మాయమాటలకు నమ్మి మోసపోవద్దని, విత్తనాలు విత్తుకున్న తర్వాత రసీదులు, ఖాళీ ప్యాకెట్లను భద్రపరుచుకోవాలని అన్నారు.

# కేటీఆర్‌కు నోటీసులు పంపడం దుర్మార్గమైన చర్య

**-బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు తాత గణేష్**

*బయ్యారం,జూన్15,ప్రభాతవార్త:*



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీల అమలును ప్రశ్నిస్తున్నందుకే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ కు ఏసీబీ నోటీసులు జారీ చేయిస్తున్నారని ఇది దుర్మార్గమైన చర్య అని బిఆర్ఎస్ బయ్యారం మండల పార్టీ అధ్యక్షుడు తాత గణేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ రేస్ కోసం హెచ్ఎండీఏ ఖాతా నుండి పంపిన 44కోట్లు సంస్థ ఖాతాల్లోనే ఉన్నాయని కేటీఆర్ చెప్పినప్పటికి వెనక్కి తెప్పించడం చేతకాని సిఎం రేవంత్‌రెడ్డి మరోసారి కేటీఆర్‌కు నోటీసులు పంపారని విమర్శించారు. నోటీసుల పేరుతో ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకునేందుకు కుట్ర చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కోరుట్ల పట్టణంలో తీవ్ర విషాదం





## »వినాయకుల తయారీ కేంద్రం వద్ద విద్యుత్ షాక్‌కు గురై ఇద్దరు మృతి
## »8 మందికి గాయాలు
## »చికిత్స నిమిత్తం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలింపు







కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణ శివారులోని వినాయక విగ్రహాల తయారీ కేంద్రం ముందు విద్యుత్ షాక్‌కు గురై ఇద్దరు మృతి చెందగా ఆరుగురు గాయాలైన సంఘటనతో కోరుట్ల పట్టణంలో విషాదం నెలకొంది. వివరాల్లోకి వెళితే కోరుట్ల పట్టణ శివారు ప్రాంతంలో గల జీఎస్ గార్డెన్ పక్కన బాలాజీ కళా ఆర్ట్స్ వద్ద ఆదివారం మధ్యాహ్నం సమయంలో వినాయక షెడ్ లోని వినాయకుని 10మంది యువకులు బయటకు తీసుకు వచ్చే క్రమంలో విద్యుత్ మెయిన్ లైన్ కు తగలడంతో వినాయక విగ్రహాన్ని పట్టుకున్న 10మంది కుప్పకూలిపోయారు. ఈ ప్రమాదంలో కోరుట్లకు చెందిన అలువాల వినోద్, మహారాష్ట్రకు బంటి అలియాస్ సాయినాథ్ లు మృతి చెందగా, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా, 6గురుకి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలిసిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను కోరుట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స నిమిత్తం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలానికి జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ చేరుకొని ప్రమాదం జరిగిన తీరు, కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సిఐలు సురేష్ బాబు, అనిల్ కుమార్, ఎస్సైలు శ్రీకాంత్,రామ్ చం ద్రం, నవీన్ కుమార్ తదితరులున్నారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించాలి : ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పట్టణంలోని గణేష్ విగ్రహాల తయారీ కేంద్రంలో కరెంట్ షాక్ కు గురైన కార్మికుల పరిస్థితి ఫోన్ ద్వారా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అడిగి తెలుసుకున్నారు. కోరుట్ల సివిల్ హాస్పిటల్ డాక్టర్లతో క్షతగాత్రుల పరిస్థితిని తెలుసుకొని జగిత్యాల జిల్లా కేంద్రంలోని డిఎం హెచ్ఓ ను ఫోన్ చేసి షాక్ కు గురైన కార్మికులకు మెరుగైన చికిత్స అందించాలని కోరారు.

# పిల్లలు లేకపోవడంతో వేధింపులు... వివాహిత దారుణ హత్య

## » హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని మహిళా సంఘాల డిమాండ్



కమలాపూర్, ప్రభాత వార్త: కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన దార్ల రేణు శ్రీ (22) అనే వివాహితను మామ, అత్త, భర్త, ఆడపడుచు కలిసి హత్య చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. కాగా హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని మహిళా సంఘాలు ఆరోపించారు.

### » వివాహం.... వేధింపులు...

రేణుశ్రీ వివాహం 5 సంవత్సరాల క్రితం గూడూరు గ్రామానికి చెందిన భద్రయ్య, శోభన, కూతురు రేణుశ్రీ, మేనత్త కొడుకు ఉదయ్ తో వివాహం జరిగింది. ఈ దంపతులకు పిల్లలు కలగకపోవడంతో తరచూ భర్త, అత్త, మామ, ఆడపడుచుల వేధింపులకు పాల్పడేవారని రేణుశ్రీ తల్లిదండ్రులు వాపోయారు. రేణుశ్రీ ని హత్య చేసి నీటి సంపులో పడేసి ఆత్మహత్యగా చిత్రీకరించాలన్న కుట్రతో మామ ఐలయ్య, అత్త కోమల, భర్త ఉదయ్‌లు కలిసి ఈ ఘాతుకానికి పాల్పడ్డారని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించారు.

### » న్యాయం కోసం మహిళా సంఘాల డిమాండ్.....

ఈ ఘటనపై గూడూరు మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్ నిర్వహించి రేణుశ్రీ అనే 22 ఏళ్ల వివాహిత మహిళ నీటి సంపులో పడి మరణించింది. ఆమె మరణం ఆత్మహత్య కాదని, హత్య అని రేణుశ్రీ ని హత్య చేసి నీటి సంపులో వేశారని మహిళా సంఘాలు ఆరోపించాయి. కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఘటనపై కేసు నమోదు చేసి బాధ్యులైన ఐలయ్య, కోమల, ఉదయ్ లను వెంటనే అరెస్ట్ చేయాలని, ఆలస్యం చేస్తే పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. రేణుశ్రీ హత్యకు కారకులను శిక్షించాలని రేవంత్ రెడ్డిని కోరారు. పోలీసులు ఉన్నతాధికారులు వారిపై చర్యలు తీసుకునే విధంగా చూడాలని కోరారు. ప్రత్యేకంగా శ్రద్ధ చూపి న్యాయం చేయాలని రేవంత్ రెడ్డిని మహిళా సంఘాలు కోరారు. హత్యకు కారకులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు.



## నేరాలు-దారుణాలు

### ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



గంభీరావుపేట, ప్రభాతవార్త: గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన దుద్దెడ శంకర్ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శనివారం రాత్రి ఇంటి నుంచి వెళ్లిన శంకర్ వ్యవసాయ బావ వద్ద ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుమారునికి ఇటీవల పెళ్లయి పెళ్లికి చేసిన అప్పులు, ఇందుకు తోడు వరి పంట అనుకూలించక, తన భర్త పట్టుకున్న మామిడి తోట లో వచ్చిన నష్టం తీర్చలేక, ఆరోగ్యం సహకరించక తన భర్త ఆత్మహత్య చేసుకున్నట్లు భార్య పద్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. ఫిర్యాదు మేరకు శవాన్ని పోస్టుమార్టంపై ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రేమానందం తెలిపారు.

### హైనా దాడిలో పాడి లేగ దూడ మృతి



చిగురుమామిడి, ప్రభాత వార్త : చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన రైతు పెసరు సమ్మయ్య తాను పెంచుకుంటున్న వ్యవసాయ పాడి లేగ దూడ హైనా దాడిలో మృతి చెందినట్లు తెలిపాడు. రైతు మాట్లాడుతూ ఎప్పటిలాగే లేగదూడను శనివారం రోజున పశువుల కొట్టం వద్ద ఉంచి ఇంటికి వచ్చానని, ఆదివారం తెల్లవారు జామున పొలం దగ్గరికి వెళ్లి చూసే సరికి లేగదూడ చనిపోయి ఉన్నట్లు తెలిపాడు. లేగదూడ చనిపోయిన తీరు, తిన్న అవయవాల ఆనవాలు చూస్తే హైనా దాడి లోనే లెగదూడ చనిపోయినట్లు రైతు తెలిపాడు. దాదాపు ఇరవై వేల విలువ కలిగిన దూడ చనిపోవడంపై సంబంధిత అధికారులు విచారణ జరిపి తగిన నష్ట పరిహారం ఇప్పించాలని రైతు కోరుతున్నాడు.

### కారు ఢీకొట్టిన ఘటనలో వ్యక్తి దుర్మరణం



చిగురుమామిడి, ప్రభాత వార్త: కొత్తపల్లి రాజీవ్ రహదారిపై శనివారం రాత్రి 11 గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామానికి చెందిన నారాయణపురం లింగం (44) మృతి చెందినట్లు స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపారు. చిన్న ముల్కనూరు గ్రామంలో నివాసం ఉండే యువకుడు నారాయణపురం లింగం కూలి పని చేసుకుని జీవిస్తూ ఉండేవాడు. శనివారం నాడు అతడి అత్తగారింటికి పోయి రాత్రి తిరుగు ప్రయాణం అయ్యారు. కొత్తపెల్లిలో దిగి సొంత ఊరైన చిన్న ముల్కనూరు గ్రామానికి రావడానికి రోడ్డు దాటుతుండగా రాజీవ్ రహదారిపై నుంచి కరీంనగర్ నుండి హైదరాబాదు వెళ్తున్న కారు అతివేగంగా ఢీకొట్టడంతో లింగం అక్కడికక్కడే తల పగిలి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఎల్ ఎం డీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. తన భర్త మరణం తో తాము దిక్కులేని వారం అయ్యామంటూ రోదించిన భార్య తీరు పలువురిని కంట తడి పెట్టించింది. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

### బావిలో దూకి మహిళ ఆత్మహత్య

గొల్లపల్లి, ప్రభాతవార్త : అనారోగ్య సమస్యలతో మానసికంగా బాధపడుతూ బావిలో దూకి మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన గొల్లపల్లి మండలం లోని మల్లన్నపేట లో చోటుచేసుకుంది. ఎస్ ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం మల్లన్నపేట గ్రామానికి చెందిన లక్కాకుల లక్ష్మీ ృ (49) కొన్ని రోజులుగా మానసిక అనారోగ్య సమస్యలతో బాధపడుతుంది.పలు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న ఫలితం లేకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఆదివారం గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. భర్త రాజమల్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు

# అంగన్వాడీ కేంద్రాల్లో మోగనున్న 'బడిగంట'

## అమ్మమాట-అంగన్వాడీ బాటలో ప్రయోగం లాంఛనంగా ప్రారంభించిన మంత్రి సీతక్క

**గూడూరు, జూన్ 15, ప్రభాతవార్త** అన్ని పాఠశాలల్లో మాదిరిగానే ఇకపై అంగన్వాడీ కేంద్రాల్లో కూడా బడి గంట మోగనుంది. పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా మారి పోయిన అంగన్వాడీ కేంద్రాలకు ప్రీస్కూల్ పిల్లలను చేర్పించే క్రమంలో ఈ సంవత్సరం నుండే స్త్రీశిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రారంభించిన 'అమ్మమాట- అంగన్వాడీ బాట' కార్యక్రమంలో బడిగంట ప్రక్రియను కూడా చేర్చారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలల పునః ప్రారంభానికి ముందే విద్యాశాఖ చేపట్టిన బడిబాట కార్యక్రమంతో పాటు అంగన్వాడీ బాట కార్యక్రమం కూడా అన్ని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో చేపట్టి తల్లిదండ్రులకు అవగాహన కలిగిస్తున్న విషయం తెలిసిందే. బడి పుట్టుక నుండి బడిగంట ప్రాధాన్యత ఎంతటిదో అందిరికి తెలిసిన విషయమే. ఈ ప్రయోగాన్ని అంగన్వాడీ కేంద్రాలకు కూడా విస్తరించి ప్రత్యేక ఆకర్షణ తేనున్నారు. పాఠశాల వేళలు ప్రారంభ ముతున్నాయని సంకేతాలు ఇచ్చేందుకు టంగ్‌టంగ్ మంటూ ఉదయాన్నే బడి గంటలు మోగించినట్టుగా అంగన్వాడీ కేంద్రాల ప్రారంభ సమయానికి కూడా గంట మోగించే విధానాన్ని అమలులోకి తెస్తున్నారు. ఈ మేరకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో గంట ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈనెల 13న రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖ, పంచాయత్‌రాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ధనసరి సీతక్క కొత్తగూడ మండల పర్యటన సందర్భంగా గూడూరు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో వేలుబల్లి గ్రామంలో నిర్వహించిన 'అమ్మమాట-అంగన్వాడీ బాట' కార్యక్రమంలో పాల్గొని 'అంగన్వాడీ బడి గంట'ను మోగించి ఆ ప్రక్రియను అధికారికంగా ప్రారంభించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వప్రాథమిక విద్య తరగతుల నిర్వహణలో భాగంగా మహబూబాబాద్ జిల్లాలోని 5 ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలోని 1437 అంగన్వాడీ కేంద్రాల్లో ఈ విద్యా సంవత్సరం నుండి బడిబంట కొట్టే విధానం అమలు చేయనున్నారు. అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసి దిశగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలలో భాగంగా నూతన మెనూ అమలుకు కూడా శ్రీకారం చుట్టింది. ఇక నుండి అంగన్వాడీ కేంద్రాల్లో వారానికి ఒకరోజు లేదా రెండు రోజులు పిల్లలకు ఎగ్ బిర్యాని అందివ్వాలని నిర్ణయించడమే కాకుండా ఈనెల 12న అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ఈ ప్రక్రియను ప్రయోగాత్మకంగా నిర్వహించారు.





### ప్రీస్కూల్ గుర్తింపు కొరకే బడిగంట: సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ

అంగన్వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా కూడా కొనసాగించన్ను క్రమంలో దాని గుర్తింపుకే తమ శాఖ బడిగంట ప్రయోగం చేపడుతున్న గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని నిలోఫర్‌అజ్మీ తెలిపారు. అమ్మమాట-అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా మూడు సంవత్సరాల పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతిరోజు భోజనం అందిస్తూ పూర్వ ప్రాథమిక విద్య అందించడం జరుగుతుందని, ప్రీస్కూల్‌లో పిల్లల ప్రవేశం కొరకే అంగన్వాడీబాట నిర్వహిస్తున్నామన్నారు. అంతేకాకుండా వారికి యూనిఫామ్స్ కూడా అందించడం జరుగుతున్నదన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసి ఐదేళ్ల వయసుకొచ్చిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం అన్నం, పప్పు, గుడ్డుతో పిల్లలకు భోజనం అందించడం జరుగుతున్నదని ఈ మెనూతో పాటు ఇప్పటి నుండి ఎగ్ బిర్యాని కూడా ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారని, అయితే దీనికి సంబంధించిన ఉత్తర్వులు ఇంకా అధికారికంగా అందలేదని సిడిపిఓ తెలిపారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## 29న మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఎన్నికలు

*కేసముద్రం, జూన్ 15, ప్రభాతవార్త*

మున్నూరుకాపు సంఘం రాష్ట్ర సంఘం ఎన్నికలు ఈనెల 29న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నీలం శ్రీనివాస్, చందా గోపిలు తెలిపారు. ఇందుకు సంబంధించి ఈనెల 6 నుండి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ప్రారంభం కాగా ఆదివారం ఓటర్ల జాబితాను ప్రకటించినట్లు తెలిపారు. సంఘ ఎన్నికలు షెడ్యూలు ప్రకారమే యదాతథంగా జరుగుతాయన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు

*కేసముద్రం, జూన్ 15, ప్రభాతవార్త*

మండలంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో అవకతవకలు చోటు చేసుకున్నాయని కెటిఆర్ సేన మండల అధ్యక్షుడు కొండపల్లి రాకేష్‌రెడ్డి ఆరోపించారు. అసలైన అర్హత కలిగి ఉన్న వారిని కాదని అక్రమ పద్దతుల్లో వారి పార్టీకి చెందిన వారిని కాంగ్రెస్‌నాయకులు లబ్ధిదారులుగా ఎంపిక చేయించారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన వారిలో ఆర్థికంగా స్థిరపడిన వారు కూడా ఉన్నారన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలు నమ్మి ఎంతోమంది పేదలు నిరాశకు గురువుతున్నారన్నారు. నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకు టిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందన్నారు.

## రక్త దాతకు ప్రశంసాపత్రం

*గూడూరు, జూన్ 15, ప్రభాతవార్త*



కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ఇప్పటికి అనేకసార్లు రక్తదానం చేసిన గూడూరుకు చెందిన పర్వతోజు నరేష్‌శాస్త్రి (పురోహితుడు) ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ ప్రశంసలను అందుకున్నాడు. ప్రపంచ రక్తదాత దినోత్సవం (వరల్డ్ బ్లడ్ డోనర్ డే) సందర్భంగా రెడ్‌క్రాస్ సంస్థ హన్మకొండ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధుల చేతుల మీదుగా నరేష్‌శాస్త్రి షీల్డు, ప్రశంసాపత్రం అందుకున్నాడు. ఇప్పటి వరకు రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాలతో పాటు పేషంట్లకు అవసరమున్న సమయంలో మొత్తం 13 సార్లు నరేష్‌శాస్త్రి రక్త దానం చేయడాన్ని గుర్తించిన సంస్థ అతనిని అభినందిస్తూ ప్రశంసాపత్రం, షీల్డు బహుకరించి సత్కరించింది.

## మృతుడి కుటుంబానికి సాయం

*గూడూరు, జూన్ 15, ప్రభాతవార్త*

గూడూరుకు చెందిన ఏదుల ఆదినారాయణ ఇటీవల గుంటూరు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆదివారంనాడు ఆయన కుటుంబ సభ్యులను పలువురు పరామర్శించి ఆర్థికసాయమందించారు. మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.33వేల ఆర్థిక సాయమందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామితో పాటు పెసరి శివ, కన్నబోయిన వెంకన్న, శివకృష్ణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఆదినారాయణ చిన్ననాటి మిత్రులు (1991-92 ఎస్ఎస్‌సి బ్యాచ్) కూడా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.50వేల ఆర్థికసాయమందించారు. ఆయన ఆత్మశాంతి కొరకు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో నూకల ఉపేందర్, నాగమల్లేశ్వర్ రావు, పాపయ్య, లక్ష్మణ్, మల్లేష్, వేమన, సాయిరెడ్డి, కిషన్, లక్ష్మణ్, వవీరస్వామి, మల్లేష్, సాంబయ్య, యాకాంబ్రం, రమేష్, బాలయ్య, వీరస్వామి పాల్గొన్నారు.

## హక్కుల సాధనకై పోరాటాలకు సిద్ధం కావాలి

*గూడూరు, జూన్ 15, ప్రభాతవార్త*



గొల్ల కురుమల హక్కుల సాధనకై నిరంతర పోరాటాలకు సిద్ధంగా ఉండాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ అన్నారు. గూడూరులో ఆదివారం జరిగిన ఆ సంఘ ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గొల్ల కురుమలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రాణించే విధంగా పాలకులు అవకాశం కల్పించాలన్నారు. గత ప్రభుత్వం గొల్ల కురుమలందరికీ గొర్రెలు పంపిణి చేస్తామని మోసం చేసిందని ఆరోపించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్‌పార్టీ కూడా గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలవమైందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వ ఈ దిశగా అలోచించి హామీలు అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈనెల 22న నిర్వహిస్తున్న మహబూబాబాద్ జిల్లా మూడవ మహాసభలకు గొల్ల కురుమలు పెద్దెత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సంఘం గూడూరు మండల అధ్యక్షుడిగా వంగపండ్ల మల్లేష్‌తో కూడిన మండల కమిటీని నియమించారు. ఈ కార్యక్రమంలో చిట్టె వెంకటేశ్వర్లు, నూకల సురేందర్, గుండెబోయిన మల్లేష్, గజ్జి మహేష్, బత్తుల లక్ష్మణ్, కోరె కుమార స్వామి, కుండె కిషన్, పాయిరాల వెంకటేష్, పోతరాజు రవి పాల్గొన్నారు.

## యువత రక్తదానానికి ముందుకు రావాలి: మాజీ సిఎల్ పి నేత జానారెడ్డి



**హాలియా, ప్రభాతవార్త, జూన్ 14:** యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని మాజీ సి ఎల్ పి నేత కుందూరు రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం హాలియా మున్సిపాలిటీలోని శ్రీ సుమంగళి ఫంక్షన్ హాల్లో అమీర్ అలీ ఫౌండేషన్ అధ్యక్షులు అమీర్ అలీ ఆధ్వర్యంలో తలసేమియా, సికెల్ సెల్ అనీమియా వ్యాధి పిల్లల కోసం ఏర్పాటు చేసిన మహా రక్తదాన శిబిరాన్ని ప్రముఖ వ్యాపార, సామాజిక వేత్త, సినీహీరో సోనూసూద్ అనుచరులు కందకట్ల సిద్దురెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ మహా రక్తదాన శిబిరంలో దాదాపు 50 మందికిపైగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమీర్ అలీ ఫౌండేషన్ చేస్తున్న పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు గమనిస్తున్నామని, వారి కార్యక్రమాలు నేటి యువతకు ఆదర్శనీయంగా ఉన్నాయన్నారు. యువత రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రముఖ వ్యాపార, సామాజిక వేత్త సిద్దురెడ్డి మాట్లాడుతూ అమీర్ అలీ ఫౌండేషన్ చేస్తున్న నిస్వార్థ సేవా కార్యక్రమాలు చూసి వారితో మాట్లాడి తన మద్దతు తెలుపుతూ వారికి ఇంకా చేయూతనిచ్చి ముందుకు నడిపించేందుకు సిద్ధమయ్యానని, యువత ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. అలాగే అమీర్ అలీ ఒక శ్రామిక జీవిగా ఉంటూ తన సంపాదన నుండి దాదాపు 30!! సంపాదనను సేవా కార్యక్రమాలకు ఖర్చు చేయడం అనేది గొప్పవిషయమని, నేటి యువతకు అమీర్ అలీ ఆదర్శనీయుడని అన్నారు. రక్తదానానికి ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సినీ హీరో ఇంద్రసేనా, జనయేత్రి సంస్థ చైర్మన్,డా. మునీర్ అహ్మద్ షరీఫ్ పీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, ఎడవల్లి నరేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, రాజా రమేష్ యాదవ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మోహినుద్దీన్, షేక్ అన్వరుద్దీన్, మహమ్మద్ బాబుద్దీన్, జానీ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ అమ్మకాల్లో అధికారుల వాటా ఎంత..?

**-మానుకోటలో మితిమీరిన ప్లాస్టిక్ అమ్మకాలు**

**-విరివిగా వెలసిన ప్లాస్టిక్ దుకాణాలు**

**-నిద్రమత్తులో సంబంధిత అధికారులు**

**మహబూబాబాద్ బ్యూరో,(ప్రభాతవార్త):**

మహబూబాబాద్ జిల్లాలో రోజురోజుకు ప్లాస్టిక్ అమ్మకాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. జిల్లాకేంద్రంలో ప్లాస్టిక్ వస్తువుల విక్రయాలకై ప్రత్యేకంగా దుకాణాలు వెలిశాయి. హోల్‌సేల్ దుకాణాలు ఏర్పాటు చేసుకొని అక్కడి నుండి జిల్లా అంతటా చిన్నచిన్న దుకాణాలను ప్లాస్టిక్ వస్తువులను సరఫరా చేస్తున్నారు. ఒక వైపు ప్లాస్టిక్ వాడకం అనేక అనర్థాలకు దారి తీస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నా తమకెమి పట్టనట్లు దుకాణాల యజమానులు ప్లాస్టిక్‌ను విక్రయిస్తూ సామాన్య ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ప్లాస్టిక్ విక్రయాల్లో అధికారుల వాటా ఎంత అని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.




ప్లాస్టిక్‌తో క్యాన్సర్ ముప్పు పొంచి ఉందని శాస్త్రవేత్తలు సైతం చెబుతున్నా హోల్‌సెల్ దుకాణాల్లో తక్కువ ధరలకు విక్రయించడంతో సామాన్య ప్రజలు అధికంగా కొనుగోలు చేస్తూ అనారోగ్యాల బారిన పడుతున్నారు. అధికారుల కళ్ళ ముందే యదేచ్ఛగా ప్లాస్టిక్ విక్రయాలు జరుగుతున్నా తమకేమి సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. జిల్లా కేంద్రంలో ఇంతా జరుగుతున్నా సంబంధిత మున్సిపల్ శాఖ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా తమకెమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ప్లాస్టిక్‌తో ముప్పు వాటిల్లుతుందని తెలిసినా ప్లాస్టిక్ నిషేధంపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని జిల్లా ప్రజలు సంబంధిత శాఖల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఏ దుకాణం చూసినా ఏ టీ స్టాల్, టిఫిన్ సెంటర్లు, తోపుడు బండ్లపై, హోటల్స్‌లో ఎక్కడ చూసిన మొత్తం ప్లాస్టిక్‌మయంగా మారగా అధికారులు ఏం చేస్తున్నారని ప్లాస్టిక్ రహిత పట్టణంగా మానుకోటను మార్చడంలో సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమైయ్యారని ప్రజలు అంటున్నారు. ఒక పక్క ప్రభుత్వం ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని అనేక అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తున్నా జిల్లాకేంద్రంలో మాత్రం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ విక్రయిస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా నిద్రమత్తులో ఉన్న సంబంధిత అధికారులు మెల్కొని ప్లాస్టిక్ రహిత పట్టణంగా మానుకోటను తీర్చిదిద్దేందుకు కృషిచేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# మలిదశ ఉద్యమకారుడు రంగన్నను ఆదుకోవాలి



**మహబూబాబాద్ టౌన్,జూన్15,(ప్రభాతవార్త):**

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బిఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు చౌడవరపు రంగన్నను పార్టీ అధిష్ఠానం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారులు అహ్మద్‌ఖాన్, చెక్కలు అశోక్‌లు కోరారు. ఆదివారం పట్టణానికి చెందిన బిఆర్ఎస్ మాజీ వార్డు కౌన్సిలర్ చౌడవరపు రంగన్న గత ఆరు నెలలుగా పక్షవాతంతో ఇబ్బంది పడుతుండగా ఆదివారం అతన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ సమయంలో ప్రతి కార్యక్రమంలో అతని సేవలను వినియోగించుకొని నేడు అతడు ఆర్థికంగా, ఆరోగ్య పరంగా ఇబ్బందుల్లో ఉంటే ప్రజాప్రతినిధులు ఎవరు కూడా కనీసం పరామర్శించకపోవడం అత్యంత బాధాకరం అన్నారు. జిల్లాలో చాలామంది మలిదశ ఉద్యమకారులు తమ జీవితాలను పణంగా పెట్టి పోరాటాల్లో పాల్గొన్నారని వారు ఇప్పుడు వయోభారంతో బాధపడుతున్నారని ఇలాంటి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చౌడవరపు రంగన్నకు ఇప్పటి వరకు దాదాపు 12లక్షల వరకు ఖర్చు అయిందని ప్రస్తుతం చికిత్సకు కూడా డబ్బులు లేని స్థితిలో ఉన్నారన్నారు. ఇప్పటి వరకు ఒక్క ఎమ్మెల్సీ రవీందర్‌రావు మాత్రమే రెండుసార్లు రంగన్నను పరామర్శించి ఆసుపత్రి బిల్లు విషయంలో ఆర్థికంగా ఆదుకున్నారని తెలిపారు. మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపిలు ఎవరు కూడా రంగన్న వైపు కన్నెత్తి చూడలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రంగన్న దీన స్థితిని చూసి పలువురు ప్రజాప్రతినిధులు స్పందించి అతన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

# ఈనెల 17న ఛలో ఇందిరపార్క్

**- టీకేవీఎస్ మహాధర్నా జయప్రదం చేయాలి**

**జనగామ టౌన్, జూన్ 15 (ప్రభాతవార్త) :**

తెలంగాణ క్షౌరవృత్తిదారుల సంఘం (టీకెవీఎస్) ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా కరపత్రంను రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తపల్లి అభినాష్, కార్యదర్శి చెన్నారావు మల్లేశ్‌లు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అభినాష్ మాట్లాడుతు కత్తి కత్తెర పట్టి ఎన్ని ఇబ్బందులున్నా సనాతనంగా వస్తున్న వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తు గ్రామాల నుంచి పట్టణాల దాక సేవ చేస్తున్న మంగళి సోదరులు (నాయిబ్రాహ్మణులు) తమ హక్కులకై కదంతొక్కి ప్రభుత్వంకు తమసత్తా చూపాలన్నారు. ప్రభుత్వం జీవో నెంబర్ 2ప్రకారం 250యూనిట్ల ఉచిత విద్యుత్ ద్వారా ఉపాధి పొందుతున్న సెలూన్‌షాపులకు గత సంవత్సరం



నుండి పెండింగ్ బిల్లుల సబ్సిడి విద్యుత్ శాఖకు చెల్లించక పోవడంతో రాష్ట్రంలో గ్రామస్థాయి నుండి పెద్ద మున్సిపాలిటి పట్టణాలలో అధికారులు బిల్లుకట్టాలని ఒత్తిడి తెస్తున్నారన్నారు. ఇవే కాకుండా పెట్టుబడిదారి వ్యవస్థ కార్పోరేట్ షాపులు నెలకొల్పి వృత్తిదారుల పొట్టకొడుతున్నారని, వృత్తిని రక్షించి సమాజంలో క్షౌరవృత్తిదారుల కుటుంబాలను ప్రభుత్వం కాపాడాలని కోరారు. అందుకు తగిన సామాజిక భద్రత చట్టం చేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా వృతినతపని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న క్షౌరవృత్తిదారులకు 250యూనిట్ల ఉచిత కరెంటు పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, ఉచిత విద్యుత్ పథకం ఎల్‌టీ 2 కేటగిరి నుంచి ఎల్‌టీ 4కేటగిరి కి మార్చాలని, ఆధునిక మోడ్రన్ సెలూన్లను ఏర్పాటుచేసి వృత్తిదారు లను ఆదుకోవాలన్నారు. సనాతంగా వస్తున్న వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న క్షౌరవృత్తిదారులకు సామాజిక భద్రత చట్టం చేయాలని, యాభై సంవత్సరాలు నిండిన క్షౌరవృత్తిదారులకు పెన్షన్ అందించాలన్నారు. ఈనెల 17న హైదరబాద్‌లోని ఇందిరపార్కులో నిర్వహించే టీకెవీఎస్ మహాధర్నాను జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో లింగం, రఘుపతి, వెంకటేశ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేటినుంచి పీఎం ధర్తీ అభ జన్ భగీధారి అభయాన్ కార్యక్రమం

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామ టౌన్, జూన్ 15 (ప్రభాతవార్త) :**



మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో " పీఎం ధర్తీ అభ జన్ భగీధారి అభయాన్" కార్యక్రమం జనగామలోని ఆరు మండలాల్లో గల తొమ్మిది గిరిజన గ్రామ పంచాయతీలలో ఈనెల 16(సోమవారం) నుండి గిరిజనుల సమస్యలు పరిష్కరిం చుటకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, కుల సర్టిఫికెట్, కిసాన్ క్రెడిట్ కార్డ్, ఆయుష్మాన్ భవ, ఇన్సూరెన్స్ కవరేజ్, వృద్ధప్య, వితంతు పెన్షన్ మొదలగునవి లేని వారికి సమకూర్చుకొనుటకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో గిరిజనుల నుండి వినతి పత్రాలను తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు. మన జిల్లాలో ఈ కార్యక్రమాన్ని సోమవారం తరిగొప్పుల మండలం బోజ్యానాయక్‌తండా గ్రామపంచాయతీ నుండి ప్రారంభిస్తున్నట్లుగా కలెక్టర్ తెలిపారు.

**- కార్యక్రమం జరిగే 9గ్రామ పంచయతీల వివరాలు..:**

జూన్ 16,17న తరిగొప్పుల మండలం బోజ్యా తండా, 18,19,20న నర్మెట్ట మండలం బొమ్మకూరు, మలక్‌పేట, 21,23 చిల్పూరు మండలం ఫతేపూర్, 24,25,26 పాలకుర్తి మండలం కొండాపూర్, మైలారం, 27,28, 30, జులై1 దేవరుప్పుల మండలం తూర్పుల‌కావత్ తండా, ధర్మాపురం, 2వ తేదీ కొడకండ్ల మండలం, నీలిబండతండ గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని ఈసందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

# బీసీల చైతన్యం మన ఆలోచన సమితి లక్ష్యం

**జనగామ టౌన్, జూన్ 15 (ప్రభాతవార్త) :**

రాజకీయాలకు అతీతంగా బీసీలను ఐక్యం చేసి చైతన్య పరచడమే మన ఆలోచన సమితి లక్ష్యమని సంస్థ రాష్ట్ర కార్యదర్శి గునిగంటి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం జనగామ అంబేద్కర్ చౌరస్తా వద్ద మన ఆలోచన సాధన సమితి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మా.ఆ.సా.స.స్థానిక నాయకుడు జి. రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ బి సి నాయకుడు కటకం నర్సింగరావు ఆధ్వర్యంలో ఏప్రిల్ 15న హైదరాబాద్‌లో మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావం జరిగిందని తెలిపారు. ఆత్మన్యూనతాభావం వదలి సామరస్య వాతావరణంలో శాంతియుతంగా మన హక్కులు సాధించుకునేందుకు చైతన్యవంతులమై సమిష్టిగా రాజ్యాధికార దిశవైపు అడుగులువేసే ప్రయత్నంలో భాగంగా ప్రతీగ్రామానికి ఈ ఆలోచన చేరవేస్తున్నామని, ఇందుకు బిసి సమాజాల నుండి మంచి స్పందన లభిస్తున్నదని ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. తొలుత తెలంగాణ ఉద్యమ నేత జనగామ జిల్లా బి సి నాయకుడు కన్నా పరశురాములు మన ఆలోచన సాధన సమితి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు, తమ వాటా తమకు కావాలని అడిగే స్థాయికి వచ్చారని ఇప్పుడు బీసీలు, రాజ్యాధికారానికి రావడం అనివార్యమైన పరిస్థితులు ఉన్నాయని, ఈ లక్ష్యసాధనకు బీసీ లంతా ఐక్యంగా కలిసి పనిచేయాలని సూచించారు. బిసి నాయకుడు విశ్రాంత ఆర్మీ వైద్య ప్రముఖులు డా.కల్నల్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ బీసీలు అగ్రకుల నాయకుల వెనకాల తిరిగే అలవాటు నుండి బయటపడాలని సూచించారు. నాడు మన పూర్వీకులు అగ్రకుల నాయకుని కచ్రం బండివెనకాల పరిగెతేవారని నేడు మనం కార్లలో వారివెనకాల పరుగెడుతున్నామన్నారు. ఈ పరిస్థితి నుండి బయటపడాలని అందుకు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో మన సత్తా చూపాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి సి.సత్యనారాయణ మాట్లాడుతూ మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ బోతున్న ప్రణాళిక గురించి వివరించారు. సమావేశంలో స్థానిక నాయకులు బొమ్మకంటి అనిల్ కుమార్, ఉలిగిల్ల చంద్రయ్య, ఉల్లెంగుల నరసింహ, డి.రమేష్, మంగళంపల్లి రాజు, మార్క ఉపేందర్, ఆకుల క్రాంతి, వంగ భీమ్రాజు, అంబటి రాజయ్య, జగన్నాథం, నర్మెట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

